స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 245 * హైద్రాబాదు 19—9—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

101905

కైరాన్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

చండీఘర్, సెప్టెంబరు 18:

కైరాన్ ప్రభుత్వంపై కమ్యూనిస్టులు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని నేడు పంజాబ్ విధాన సభ త్రోసివేసింది.

ముఖ్యమంత్రి కైరాన్ ఈ తీర్మానంపై చర్చకు సమాధానమిచ్చే ముందు ప్రతిపక్షాల సభ్యులంతా సభనుండి వెళ్ళిపోయారు. స్పీకరు ఈ తీర్మానాన్ని ఓటుకు పెట్టినప్పుడు సభలో ప్రతిపక్షాల సభ్యులెవరూ లేరు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

అస్సాం సరిహద్దుల్లో పాక్ సైనికుల కాల్పులు

పరిస్థితుల కనిపెట్టి వలసినదిగా సైన్యానికి ఆదేశం

లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 18

లాతితిల్లా — ధుమా చారి ప్రాంతంలో భారత సరిహద్దు స్థావరాలకు ఎదురుగా పాకిస్తానీలు క్రొత్త స్థావరాల నిర్మిస్తున్నారని బంకర్లను మరమ్మతు చేస్తున్నారని సమాచార మందినటుల ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

కరీంగంజ్ సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు జరుపుతున్న కాల్పులపై మరో ప్రకటనచేస్తూ లాతితిల్లా ప్రాంత గ్రామాలపై పెక్కు చోట్ల పాకిస్తాన్ సైనికులు నిరంతరంగా కాల్పుల కొనసాగిస్తూనే ఉన్నారని అస్సాం ప్రభుత్వం నుండి నేటి ఉదయము తమకు టెలిగ్రామ్ అందినదని ప్రధాని నెహ్రూ వివరించారు. భారతసరిహద్దు కావలా దళాలు పాకిస్తాన్ కాల్పులకు సమాధానముగా తిరిగి కాల్పుల జరిపారని మనవైపు ఎట్టి నష్టాలు జరుగలేదని తెలిపారు వీరు.

ఈ సందర్భంగా మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ పాకిస్తాన్ దళాలు నిరంతరంగా కాల్పుల జరుపుతుండటం తీవ్రమైన అంశమేనని బహుశ సరిహద్దు ప్రదేశాలలోని ప్రజల భయ భ్రాంతులచేసి వారు ఆ స్థలాలను ఖాళీచేసేలా ఉద్రిక్తతల కల్పించడమే పాకిస్తాన్ లక్ష్యమై ఉండవచ్చని ప్రధాని తెలిపారు.

పాకిస్తాన్ కాల్పులను మనం ఎదుర్కొంటాం. ఈ విషయమై పరిస్థితుల కనిపెట్టమని సైన్యానికి ఆదేశమిచ్చాం. పాకిస్తానీ కాల్పులకు ఎత ప్రాధాన్యమివ్వాలో అతకాన్నా అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వక గూడా ఉచితం కాదు అని అన్నారు వీరు.

హేంబారువా, ఎస్ ఎం. బెనర్జీ, డాక్టరు సి ఖుబీ, యు. ఎం. త్రివేది మొదలగు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలు, తూర్పు సరిహద్దు పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ చేసిన ప్రతిపాదనల దృష్ట్యా ప్రధాని నెహ్రూ నేడు పై ప్రకటన చేశారు.

పాకిస్తాన్‌లోని భారత హైకమీషన్‌కు ఈ వ్యవహారాన్ని గూర్చి పాక్ ప్రభుత్వంతో విచారి చవలసినదిగా ఆదేశాలు పంపామని ప్రధాని తెలిపారు భారత ప్రభుత్వం ఈ ప్రాంతంలో క్రొత్తగా సరిహద్దు ఎల్లల నిర్ణయించుకోవాలని కోరినా పాక్ ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి సమాధానాన్ని ఇవ్వలేదు.

24 న రాష్ట్రపతి కలకత్తా రాక

కలకత్తా, సెప్టెం 18

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈనెల 24 న ఒక రోజు మకాంతో కలకత్తా వస్తున్నారు. వీరు ఇక్కడి నుండి 25 వ తేదీన మద్రాసు వెళ్ళుతారు.

హైద్రాబాదు నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నికులో ఈనెల 17వ తేదీన రాష్ట్ర గవర్నరు జనరలు ఎస్. ఎమ్. శ్రీ నగేశ్ రెండవ ఎ. ఎం. ఐ. ఇ. (1) కోర్సుకు ప్రారంభోత్సవము చేశారు.

ఇండియా-పాకిస్తాన్ తూర్పు సరిహద్దు:-

4 రోజులనుండి ఎడతెరిపి లేకుండా కాల్పులు

షిల్లాంగ్, సెప్టెంబరు 18

ఇండియా—పాకిస్తాన్ తూర్పు సరిహద్దులోని లాతితిల్లా ధుమాచారి ప్రాంతముపై తూర్పుపాకిస్తాన్ సైనికులు నేడు నాల్గవ రోజుగూడా కాల్పులు సాగిస్తున్నారు.

పాకిస్తాన్ దళాలు గాట్‌మిట్టెలా గ్రామానికిదక్షిణంగాకలకాశీనాపుట్ని మరియు సుర్మా లెగా సరిహద్దు స్థావరం వెంటగల మూడు మైళ్ళ ప్రదేశముపై ఆగి, ఆగి కాల్పుల జరుపుతున్నాయని నేటి మధ్యాహ్నం చేరిన అధికారిక వార్తలవల్ల తెలుస్తున్నది.

గత ఆదివారంనుండి ఇప్పటి వరకు తేలికరకం మిషిన్‌గన్‌లతో పాకిస్తానీ సైనికులు కొన్నివేల గుండ్ల కాల్చారు. ఈ సరిహద్దు ప్రదేశములోగల భారత గస్తీ సైనికులు చాలా ఓరిమివహిస్తూ కేవలం స్వీయరక్షణకొరకే ఎదురు కాల్పులు జరుపుతున్నారు. ఇప్పటి వరకు మనవైపు ఇద్దరు తీవ్రమైన గాయాలకు గురి అయినారు. అంతకన్నా అధిక సమాచారం మరెట్టి నష్టాలగూర్చి ఇంకా అందలేదు. సరిహద్దు పరిస్థితుల కాచార్ డిప్యూటి కమిషనరుద్వారా అస్సాం ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నది.

(చివర పేజీ చూడుడు)

ఐక్యరాజ్యసమితి 18వ సర్వ ప్రతినిధి సభ ప్రారంభం

వెనుజులా ప్రతినిధి రోడ్రిగూ అధ్యక్షుడుగా ఎన్నిక

న్యూయార్క్, సెప్టెం 18

శుభసూచకముగా ఉన్న అంతర్జాతీయ వాతావరణం మధ్య నిన్న ఐక్యరాజ్యసమితి 18వ సర్వప్రతినిధి సభ సమావేశం ప్రారంభమైంది. కాని మలేసియా ప్రతినిధికి స్థానమిచ్చినందుకు ఇండోనీషియా అభ్యంతరం తెలుపడమైనకే అవస్వరముగా తయారైందని అభిజ్ఞులు వ్యాఖ్యానించారు.

లాటరీలు తీయగా సర్వ ప్రతినిధి సభలో ప్రథమస్థానం కువైత్‌కు లభించింది. శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం పశ్చిమఫ్రికాకు కేటాయించిన స్థానాల సమీపంలో చివరకు కూర్చోవలసివచ్చినది. ఇండియా ప్రక్కనే ఇండోనీషియాకు స్థానంలభించింది.

సమితి 17వ సర్వప్రతినిధి సభాధ్యక్షుడు మహ్మద్ జఫరుల్లాఖాన్ (పాకిస్తాన్) ప్రతినిధులందరనూ ఆహ్వానించిన అనంతరం ఇండోనీషియా ప్రతినిధి వేదికనెక్కి ఐక్యరాజ్య సమితిలో మలేయా ప్రతినిధియే ఇప్పుడు మలేసియా ప్రతినిధిగా వ్యవహరించడాన్ని ఆక్షేపించారు.

అనంతరం వెనుజులా ప్రతినిధి కార్లోస్ సాల్వాడోరోడ్రిగూ రహస్య ఓటింగ్ పద్ధతిని దక్షిణముగా 18వ సర్వప్రతినిధి సభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. నూతనాధ్యక్షుడు లాంఛనప్రాయముగా ప్రసంగించిన తరువాత వివిధకమిటీల అధ్యక్షుల ఎన్నికకు సమితిసభ్యుడు విడిపోయారు.

ఐక్యరాజ్య సమితి సమావేశం సందర్భంగా అమెరికా ప్రతినిధి అడ్లాయి స్టీవెన్సన్, రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోలు విడిగా 4వ సమిషాలపాటు సమాలోచించారు. యిరికూడా సమితి సమావేశ వాతావరణానికి గణనీయమయిన సంఘటనగా వ్యాఖ్యానించబడుతున్నది.

అధ్యక్షు యెన్నికకు 110 దేశాలు ఓట్లు వేయవలసిఉండగా 11 రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొలేదు. 99 ఓట్లువచ్చినందున డా॥ సోసా రోడ్రిగూ యెన్నికైనట్లు జఫరుల్లాఖాన్ ప్రకటించాడు.

18 వ సర్వ ప్రతినిధి సభకు దక్షిణాఫ్రికా ప్రతినిధి, పోర్చుగీసు ప్రతినిధి కూడా హాజరయ్యారు. చైనా ప్రాతినిధ్యానికిగాను అభ్యర్థనను ఈ సారి సమితిలో అల్బేనియా తొలిసారిగా ప్రతిపాదించినది ఇంతవరకూ ఆ పనిరప్పా చేస్తూ వచ్చేది.

మహారాష్ట్ర ప్రభుత్వం పొదుపు

బొంబాయి, సెప్టెం 18

వివిధ పొదుపు చర్యల అవలంబించడము వల్ల మహారాష్ట్ర ప్రభుత్వము 1961 జులై నుండి 1962 ఏప్రిల్ వరకు రు. 61414302 పొదుపు చేయగల్గింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుగా

ఆరు నెలలపై ఐ. స్వామినాథ రెడ్డి నియమింపబడినారు.

శ్రీ సంజీవయ్య-నెహ్రూలతో మెహతా సంప్రదింపులు

న్యూఢిల్లీ, సెప్టెం 18

గుజరాత్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నాయకుడు బల్వంతరాయ్ మెహతా నేడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యను ఎ. ఐ. సి. సి. ఆఫీసులో కలుసుకున్నారు.

తరువాత ప్రధాని నెహ్రూను గూడా కలుసుకున్నారు. శ్రీ మెహతా గుజరాత్‌లో తాను ఏర్పరచబోయే క్రొత్త మంత్రివర్గాన్నిగూర్చి పిరితో చర్చించారని తలచబడుతున్నది. మెహతా అహ్మదాబాదుకు ఈసాయంత్రమే వెళ్ళిపోయారు.

రేపే హైద్రాబాదుకు శ్రీ సంజీవయ్య రాక

హైద్రాబాద్, సెప్టెం 18

ఈనెల 20వ తేదీన కాంగ్రెసు అధ్యక్షులుశ్రీస జీవయ్య ఇచ్చటికివచ్చిఅదే రోజు గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వెళ్ళుతారు. అక్కడ 21వ తేదీన జరిగే అల్లూరి అస్థికల నిమజ్జన కార్యక్రమములో పాల్గొంటారు. వక్షస్థానదివద్ద జరిగే మరో ఇట్టి కార్యక్రమములో పాల్గొని సెప్టెంబరు 22న హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

ధరల పెరుగుదల వస్తువుల కొరత వల్లనే

ద్రవ్యోల్బణం ఇందుకు కారణంకాదని ఆర్థిక మంత్రి అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెం 18

నేడు కాన్పిస్తున్న ధరల పెరుగుదలకు ద్రవ్యోల్బణం కారణం కాదని సరుకుల కొరతేనని ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో తెలిపారు.

ధరల పరిస్థితిపై వేయబడిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ధరల నిలకడగా ఉంచవలెనన్న వాదనను తాము అంగీకరిస్తామని అయితే ప్రభుత్వం ధరల అదుపులో పెట్టడానికి తీసుకొనేచర్యలు అనగా "కంట్రోళ్ళను" ప్రజలు యెంతవరకు భరించ సిద్ధంగా ఉన్నారని ఆర్థికమంత్రి ప్రశ్నించారు.

పరిశ్రమాభిప్రాయం అనుకూలముగా ఉన్న కంట్రోళ్ళవిషయమై ఆలోచించవచ్చునని అన్నారు.

ఆర్థికమంత్రి గత బడ్జెట్ వాస్తవముగా ద్రవ్యోల్బణాన్ని అణచేదేనని అన్నారు.

తొలుత ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ బియ్యం పంచదార విషయంలో ధరలు పెరిగాయని ఎక్సయిజు పన్ను పెంచడం వలన కిరసనాయిలు ధర పెరిగిందని తెలిపారు. కిరసనాయిలు వాడకాన్ని తగ్గించడానికే ఎక్సయిజుపన్ను పెంచబడినదన్నారు.

రక్షణ సన్నాహచర్యలు

మలయా ప్రధాని ప్రకటన

కౌలాలంపూర్, సెప్టెం 18

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ తమదేశాన్ని రక్షణ సన్నాహ స్థితిలో ఉంచినటుల ప్రకటించారు.

ఇండోనీషియా ఫిలిప్పైన్స్‌తో దౌత్యసంబంధాల తెగతెంపులు చేసుకొనడం వలన ఇట్టి అత్యవసర పరిస్థితి ఉత్పన్నమయినటుల మలయా ప్రధాని తెలిపాడు.

55 వందల తులాల బంగారం పట్టుబడి

కొల్హాపూరు, సెప్టెం 18

సెంట్రల్ ఎక్సైజు అధికారులు నిన్న 55 వందల తులాల బంగారు కడ్డీలు పట్టుకున్నారు. వీని విలువ రు. 7న్నర లక్షలుంటుంది. ఇక్కడికి 25 మైళ్ళ దూరంలోగల నిపాని పట్టణంలో ఈ బంగారాన్ని పట్టుకోవడమైనది. బొంబాయి నుండి మద్రాస్‌కు ఒక కారులో దీన్ని తీసుకో వెళ్లుతున్నారట.

కమ్యూనిస్టు డిటెన్యూ విడుదల

కలకత్తా, సెప్టెం 18

డిటెన్షన్‌లో ఉన్న కమ్యూనిస్టు నాయకుడు ముజఫర్ అహ్మద్‌ను విడుదల చేయుటకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వుల జారీచేసింది.

గుజరాత్ ముఖ్యమంత్రిగా శ్రీ బల్వంతరాయ్ మెహతా

అధిష్ఠాన వర్గంతో చర్చలకు ఎన్నిక వెంటనే ఢిల్లీ ప్రయాణం: నేడే కొత్త మంత్రిమండలి ప్రమాణ స్వీకారం

అహ్మదాబాద్, సెప్టెంబరు 18

గుజరాత్ రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా శ్రీ బల్వంతరాయ్ మెహతా (64) ఈ ఉదయం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈఎన్నిక సమావేశానికి వైదొలుగుతున్న ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా అధ్యక్షత వహించారు.

ఎన్నికయిన వెంటనే శ్రీ బల్వంతరాయ్ మెహతా విమానంలో ఢిల్లీ వెళ్లారు. నూతన మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి శ్రీ మెహతా ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షునితోను ప్రధాని శ్రీ నెహ్రూతోను ఇతర కాంగ్రెసు పెద్దలతోను చర్చిస్తారు. శ్రీ మెహతా ఈ రాత్రికే తిరిగివస్తారు. బహుశా నూతన మంత్రిమండలి ప్రమాణస్వీకారం రేపే జరుగవచ్చు.

డా॥ జీవరాజ్ మెహతా మంత్రివర్గంలోని సీనియర్ సభ్యుడు శ్రీ హితేంద్రనాథ దేశాయి శ్రీ బల్వంతరాయ్ మెహతా పేరును ప్రతిపాదించగా శ్రీమతి మదినాబెన్ నాగోరి బలపరిచారు. సమావేశంలో రహస్యముగా జరిగింది. మొత్తం 118 మంది సభ్యులకు దాదాపు అందరూ హాజరయినారని తెలుస్తున్నది.

ఈ నాయకుని ఎన్నిక సమావేశానికి హైకమాండు ప్రతినిధిగా శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి పరిశీలకునిగా హాజరయినారు. మాజీ కాంగ్రెసుకార్యదర్శిగాపనిచేసిప్రముఖ కాంగ్రెసు నాయకుడుగా ఉన్న శ్రీ మెహతా ఎన్నిక సంతోషదాయకమనీ ఇందుకు డా॥ జీవరాజ్ మెహతా కృషి అభినందించాలనీ శ్రీ బల్వంతరాయ్ మెహతా 1923 నుండి తమతో పనిచేసిన వ్యక్తి అనీ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి విలేఖరులతో అన్నారు.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కూడా నేడే శ్రీ బల్వంతరాయ్ మెహతాతో కలిసి ఢిల్లీ వెళ్ళిపోయారు.

డా॥ జీవరాజ్ మెహతా రాజీనామావల్ల వారం దినాల పాటు వాయిదాపడిన గుజరాత్ శాసనసభా సమావేశం రేపు సాయంత్రం తిరిగి ప్రారంభం కాగలదు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా ఏర్పాటుచేసే మంత్రివర్గంలో పాత మంత్రివర్గంలోని వారందరూ ఉంటారనీ రాజీనామాలు చేసిన శ్రీ రతూభాయి అదానీ, శ్రీ రసికలాల్ పరీఖులకు బదులు ఒక కొత్తవారెవరయినా తీసుకోబడగలరనీ, డిప్యూటి మంత్రుల్లో కొద్దిపాటి మార్పులుండవచ్చునని స్థానిక కాంగ్రెసు వర్గాలవారంటున్నారు.

హైద్రాబాద్‌లో ఒక పబ్లిక్ కంపెనీ నమోదు

హైద్రాబాద్, సెప్టెం 18

హైద్రాబాద్ ఎలక్ట్రానిక్సు అండ్ ఇన్‌డస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో రూ. 10,00,000ల అధికారం పొందిన మూలధనంతో ఒక పబ్లిక్ కంపెనీ 1963 ఆగస్టులో నమోదయింది. మరో నాలుగు ప్రయివేటు కంపెనీలు మొత్తం రూ. 86,90,000ల అధికారము పొందిన మూలధనంతో అదే నెలలో రిజిస్టరయినాయి. 'ఆంధ్ర పర్మనెంటు ఫండు లిమిటెడ్" అన్న ఒక పబ్లిక్ కంపెనీ వని చేయడం లేదని కంపెనీల రిజిస్టరు నుంచి తొలగించబడింది. చట్ట రీత్యా సంపవలసిన లెక్కలు, జాబితాలు కంపెనీల రిజిస్టారు కార్యాలయానికి సంపనందున న్యాయస్థానం వాటికి మొత్తము రూ. 1,320 జరిమానా విధించింది.

మల్లారం పంచాయత్

కరీంనగర్, సెప్టెం 18

గ్రామీణ వాలంటీర్ దళము సహాయంతో మల్లారం పంచాయత్‌లో మురుగు కాల్వల నిర్మాణము పూర్తి అయినది.

జకార్తాలో బ్రిటిష్ దౌత్యకార్యాలయం పైదాడి

మలేసియావ్యతిరేక ప్రదర్శకుల చర్యలు

జకార్తా, సెప్టెం 18

మలేసియా వ్యతిరేక ప్రదర్శకులు ఇక్కడి బ్రిటిష్ దౌత్యకార్యాలయంపై బడి నేటి మధ్యాహ్నం కార్లను తగులబెట్టారు.

వందలాది యువకులు బ్రిటిష్ వ్యతిరేక మలేసియా వ్యతిరేక నినాదాలు చేస్తూ ఈ రాయబార కార్యాలయ భవనపు కాంపౌండులో జొరబడి మొత్తం ఆరు కార్లు దగ్ధంచేశారు.

ఈ దౌత్యకార్యాలయం గల నాల్గు అంతస్తుల భవనంపై జనసమూహం దాడిచేసి అందలి ఫర్నిచరు రికార్డుల ఫిట్టింగులు ఊడలాగి అన్న ఒక చోట పేర్చి తగులబెట్టింది. పోలీసులు కత్తిదాడాళాలు బ్రిటిష్ దౌత్యకార్యాలయ ఉద్యోగుల సురక్షితంగా ఆవలకు చేర్చారు. వ్యక్తులపై ఎట్టి హింస జరిగినటుల ఇంతవరకు సమాచారం అందలేదు.

నిన్న కౌలాలంపూర్‌లో ఇండోనీషియా రాయబార కార్యాలయం వద్ద జరిపిన ప్రదర్శనకు ప్రతీకారంగా నేడు ఇచ్చట ఈ ప్రదర్శనలు జరుపబడినవి. మలయన్లు తమ అధ్యక్షుని అవమానపరచారని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వారిని బలపరుస్తున్నారని యువకులునినాదాలుచేశారు. నేటి మధ్యాహ్నం బ్రిటిష్ రాయబార కార్యాలయంముందు భారీగా కావలా ఉంచబడినా ప్రదర్శకులు వచ్చినప్పుడు వారిని అటకాయించడానికి ఎట్టి ప్రయత్నము జరుగలేదు.

హెచ్.ఎస్.సి. పరీక్షల్లో ప్రప్రథములుగా నెగ్గిన విద్యార్థులకు బహుమతులు

హైద్రాబాదు, సెప్టెం 18

1963 సంవత్సరం మార్చినెలలో జరిగిన హెచ్.ఎస్.సి. మల్టీపర్పస్ మరియు హెచ్.ఎస్.సి. మెట్రిక్ పరీక్షలలో ప్రప్రథములుగా నెగ్గిన విద్యార్థులకు హైద్రాబాదులోని రాయల్ హోటల్ ప్రొప్రయిటర్లు 14 క్యారెట్ల నాణ్యంగల "లాకెట్లు" ప్రదానం చేయడానికి సంకల్పించారు.

శ్రీ చంద్రశేఖరం (సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజీ హైస్కూల్ మల్టీపర్పస్); శ్రీ యం. యం. అలీ (అల్ సెయింట్స్ హైస్కూల్) ఇరువురికీ ఈ "లాకెట్లు" ఆయా పాఠశాలల అధికారులతో సంప్రదించిన మీదట ప్రదానం చేయబడుతాయి.

తెలంగాణాలో లైబ్రరీ సర్వీసు దైన్యస్థితి

5 వేలజనాభాగల ప్రతిగ్రామానికి గ్రంథాలయ ఆవశ్యకత

నల్లగొండ, సెప్టెం 19

ఆంధ్ర ప్రాంతంతో పోల్చిచూస్తే తెలంగాణాలో లైబ్రరీ సర్వీసు అభివృద్ధి చలాదరిద్రంగా ఉందని నల్లగొండ పట్టణ పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ టి. వెంకటనారాయణ తెలంగాణా ప్రాంతీయత ఘనికి సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆంధ్రలోనూ ప్రవైటు,మున్సిపల్ లైబ్రరీలు కాకుండా, ప్రతి జిల్లాలోనూ 30 నుండి 40 వరకు బ్రాంచి లైబ్రరీలు ఉన్నాయి. కానీ తెలంగాణాలో జిల్లాఒక్కంటికి 3 నుండి 7 వరకు మాత్రమే బ్రాంచి లైబ్రరీలు ఉన్నాయి.

సామాన్యప్రజలవిజ్ఞాన, ఆలోచనా స్థాయి పెంపుదలకు, ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొనగలశక్తిని పొందడానికిగాను ఐదువేల జనాభాగల ప్రతిగ్రామానికి ఒక ఉత్తమగ్రంథాలయం ఉండితీరాలని శ్రీ వెంకటనారాయణ అన్నారు.

తూర్పు తెలంగాణాలోని ఒక్కొక్క లోకల్ లైబ్రరీల ఆధారంటికి తిరిగి వాపసుతీసుకునేవిధంగా కనీసం రెండు లక్షలు, మరియు తిరిగి పుచ్చుకోని విధంగా ఒక లక్షరూపాయలు గ్రాంటు కేటాయించాలనీ ఆయన విజ్ఞప్తి చేసారు.

నల్లగొండలో ఒక ఉత్తమగ్రంథాలయ భవనము నిర్మించేందుకుగానుస్థానిక లైబ్రరీ ఆధారంటికి 20 వేల రూపాయల విలువచేసే రెండు వేల చదరపు గజాల స్థలం పట్టణ పురపాలకసంఘం విరాళమిచ్చిందని కూడా అధ్యక్షులు అన్నారు. కానీ స్థానిక లైబ్రరీ ఆధారంటి ఆ భవనాన్ని నిర్మించే స్థితిలో లేదన్నారు.

జీవితకాలంలో ఇదొక మహత్తరావకాశం

15 మాత్ర మే

హిమలక్స్

మహోన్నతమైన చిన్న రిఫ్రిజిరేటర్

ఉచితవడ్డీపై వాయిదాపద్ధతులలో అమ్మకం

ప్రాథమిక చెల్లింపు రు. 550-00 మరియు

ప్రతినెల రు. 100/- చొప్పున 6 వాయిదాలు

అమ్మకం పన్ను అదనం

ఇండియన్ కమర్షియల్ కంపెని

ప్రయివేట్ లిమిటెడ్

మహాత్మాగాంధీరోడ్ : సికింద్రాబాద్.

ఫోన్స్: ఆఫీసు: 78774. మేనేజర్: 74774.

రిజిష్టర్డు ఆఫీసు: 45-47. అబ్బిపోలీవీధి, పోర్టు బొంబాయి-1.

SABA.

వచ్చే వేసవి నాటికి విద్యుత్తుకొరత పరిష్కారం

విజయవాడలో మంత్రి శ్రీ ఎ. సి. వివరణ

విజయవాడ, సెప్టెం 18

రాష్ట్రంలో ప్రస్తుతం గల విద్యుచ్ఛక్తి కొరతను వచ్చేసంవత్సరం వేసవి కాలంనాటికి తొలగించవచ్చునన్న ఆశాభావాన్ని రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

అమెరికానుండి ఈవరకే కొంటాయి చేరుకున్న పది మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల రెండు గ్యాస్ టర్బయిన్‌లు హైదరాబాదులో ఏర్పాటు చేయబడుతాయనీ తొమ్మిది మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల మరో మూడు టర్బయిన్‌లు తుంగభద్రవద్ద స్థాపిస్తామనీ ఇవన్నీ 1964 ఏప్రిల్ నాటికి స్థాపిస్తే 40 లేదా 50 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అదనముగా లభిస్తుందనీ శ్రీ ఎ. సి. అన్నారు. దీనితో రాష్ట్రంలోని విద్యుత్తుకొరతతీరుతుందన్నారు.

నెల్లూరులో 30 మెగావాట్ల శక్తిగల థర్మల్ విద్యుత్ కేంద్రం తయారవుతున్నదనీ అది 1964 సెప్టెంబర్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తుందనీ కూడా ఆయన ప్రస్తావించారు.

మంత్రిత్వం: లగ్గేజి

శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి అనుభవం

అహ్మదాబాద్, సెప్టెం 18

మాజీ కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న ఢిల్లీ నుండి యిక్కడికి విమానంలో వచ్చినసందర్భంగా ఆయన తన లగ్గేజిని తీసుకు వచ్చి తానుకూర్చున్న కారులో పెట్టేవరకూ వైలుదేర లేదు. ఆయన కారులో కూర్చొని తన లగ్గేజిని గురించి అడిగారు. అక్కడివారు పర్వాలేదు, మీరు వెళ్ళండి,లగ్గేజిపస్తుందిఅన్నారు. అప్పుడాయన "అలా వీల్లేదు. ఇదివరకునలె నేను మంత్రిని కాను, నాలగ్గేజి వ్యవహారము నేనుచూసుకోవలసిందే. ఒకసారి అలా చూసుకోనందున లగ్గేజి కొంత పోగొట్టుకున్నాను" అనగా అక్కడివారంతా భక్కున నవ్వారు.

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసా చొప్పున ఉచితముగా ఇవ్వబడును. త్వరపడి ఇంగ్లీషులో వ్రాయండి.

Bengal Chikitsa Kendra
P. O. Lal Bighi [Gaya]

నెర్వొటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకునూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది. 8 ఔన్సుల సీసా రు. 5-75 పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

నేటి రాత్రి

గురుదత్స్ రజతోత్సవ చిత్రం:

చౌధ్వీ కా చాంద్

(పూర్తి నిడివి రంగుల చిత్రం)

తా: వహీదా రెహమాన్, గురుదత్, రెహమాన్, మీనాకుమారి, జానీవాకర్.

ప్యాలెస్

హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

8 వ సం. యుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి

చందిపోటు

ప్రభాత్ & అజంతా

ప్రతిరోజు 2-45, 6-00 & 9-30 గం.

శోభకృత్‌నం॥ ఆశ్వయుజ శు॥ విదియ
తె 5-21 హస్త రా 10-10
ఉ శే వ 6-55 వరకు
(శాలివాహన శకము: 28-6-1885)
19-9-1968 గురు వారము

"విను శూన్యస్థానంబున
నునికి యతిశీఘ్ర గృత్య
మగుట ను ర్వీశ్వర
ముక్తు ని మానసంబు
శూన్యంబని చొచ్చితి
ముక్తి లేమి నదిదప్పయ్యెన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 సెప్టెంబరు 1968
గురు వారము

మన విదేశాంగ విధానము

—(o)—

లోకసభలో రెండు రోజుల పాటు మనదేశపు విదేశాంగ విధానమును గూర్చి చర్చ జరిగినది. విదేశాంగ విధానము మీద చర్చను ప్రారంభించుచు భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ కావించిన ఉపన్యాసము యెంతో ప్రాధాన్యతకలిగినట్టిదని చెప్పవలెను. భారత దేశపు విదేశాంగ విధానమును గూర్చి ప్రపంచపరిస్థితినిగురించి, అంతర్జాతీయ రాజకీయాలను గూర్చి మాట్లాడుచు శ్రీ జవహర్లాల్ నెహ్రూ అత్యంత ప్రశంసనీయమైన రాజనీతిజ్ఞతను ప్రదర్శించినారు; అంతేగాక అంతర్జాతీయ పరిస్థితుల మీద, పరిణామాల మీద శ్రీ నెహ్రూ ప్రామాణికమైన, సాధికారికమైన అభిప్రాయాలను వెల్లడించినారు, శ్రీ జవహర్లాల్ లోకసభ ఉపన్యాసములో కనుపించిన వాస్తవిక దృక్పథము గాని, వివిధ రాజకీయ సమస్యలను గురించి ఆయనకున్న అతి స్పష్టమయిన అవగాహన గాని మన ప్రతిపక్షాల నాయకుల ఉపన్యాసాలలో అగుపడలేదు; నిజముగా యిది చాల విచారకరమయిన "వెనుకబడిన తనము". పదాడంబరమును, పనికిరాని ఉద్రేకాన్ని, నిరర్థకమైన విమర్శలను వదలి పెట్టనంతవరకు ప్రతిపక్ష సభ్యుల మాటలు ప్రజలను ఆకర్షించజాలవు లోకసభలో విదేశాంగ విధానము మీద జరిగిన చర్చ యందు ప్రతిపక్షాలు తమ "దాడి"లో పూర్తిగా విఫలమైనవని చెప్పకతప్పదు. కాశ్మీరు విషయము వచ్చే సరికి శ్రీమాన్ రాజగోపాలా చార్యుల వారి "స్వతంత్ర" అనుయాయులు ఒక్కొక్కరు ఒక్కొక్క స్వతంత్ర విధానమును అవలంబించి లోకసభలో పరిహాసము పాలైనారు

లోకసభ యందు జరిగిన చర్చలో మరొకమారు శ్రీ నెహ్రూ మన అలీన, స్వతంత్ర విదేశాంగ విధానమును చాల గట్టిగా సమర్థించినారు. శ్రీ నెహ్రూ తమ లోకసభ ఉపన్యాసములో విశదీకరించినట్లు ఆదర్శవాద దృక్పథముతో అవలోకించినా లేక గడచిన కొన్ని సంవత్సరాల యందు మనకు అనుభవమైన సంఘటనలను దృష్టి యందు ఉంచుకొని మాట్లాడినా మన అలీన విదేశాంగ విధానము నూటికినూరు పాళ్లు విజయవంతమైనదని తెలియగలదు మన జాతీయ అవసరాలను దృష్టియందుంచుకొని పరిశీలించినప్పటికిని ప్రస్తుతము మనము అవలంబించుచున్న విధానము చాల ప్రయోజనకరమైనదనియు,యింతకంటె ఉత్కృష్టమైన జాతీయమైన విధానము యీ పరిస్థితిలో మరొకటి లేదనియు స్పష్టము కాగలదు. నిజానికి నేటి అంతర్జాతీయ రంగములో శాశ్వతమయిన కూటములన్నవి లేనే లేవు; కమ్యూనిస్టుకూటమిలోని రష్యా-చైనాలమధ్య కలహము తారస్థాయిని అందుకొన్నదని శ్రీ నెహ్రూ అభిప్రాయపడినారు; అంతేగాక పశ్చిమ రాజ్యాల కూటమిలోను యిటువంటి కలహాలే తలయెత్తుచున్న సూచనలు కనుపించుచున్నవని శ్రీ నెహ్రూ అన్నారు. ఇటువంటి కలహాలకు సిద్ధాంతాల కంటె యెక్కువ జాతీయ ప్రయోజనాలే కారణమని గూడ భారత ప్రధాని భావించినారు. అందువలన మనస్వతంత్ర విదేశాంగ విధానమును సందేహించవలసిన అవసరము యెంతమాత్రమును కనుపించుటలేదు. ప్రపంచములోని యితర దేశాలు అనేకము మన విధానమును గౌరవించి, అనుసరించుచున్నవని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినారు.

మన దేశపు భూభాగాలమీద దురాక్రమణ చేసిన మదోన్మత్త రాజ్యాలు పాకిస్తాన్, చైనాల పట్ల మనము అవలంబించుచున్న వైఖరిని శ్రీ నెహ్రూ యింకొకసారి ప్రపంచానికి స్పష్టము కావించినారు. ఈ రెండు యుద్ధోన్మాద దేశాలతో మనకు యేర్పడిన వివాదాలను శాంతియుతముగా పరిష్కరించుకొనడానికి మనము మొదటినుండియు సంసిద్ధతను ప్రకటించుచున్నాము; యిప్పటికిని శాంతియుతముగా పరిష్కరించుకొనవలెననే మన అభిలాష కాని మన శాంతి ప్రియత్వమునకు అనుగుణముగా పాకిస్తాన్,చైనాలుప్రవర్తించుట లేదు. ఒకదానితో మరొకటి చేతులుకలిపి మనదేశమును అవమానించవలెనని కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్ కుట్రను పన్నుచున్నవి. ఈ విచిత్రమైన పరిణామాన్ని, వింత కలయికను, యిందువలన మనము యెదుర్కొనవలసిన ప్రమాదాన్ని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోకసభలో విపులపరచినారు. మొన్న మొన్ననే పాకిస్తాన్ గూఢచారులు మనదేశములో బట్టబయలు అయినారు; లోకసభలో మాట్లాడుచు శ్రీ నెహ్రూ మన దేశములో కమ్యూనిస్టు చైనా కు అనుకూలముగా పనిచేయుచున్న "చైనాలాబీ"ని గురించి వెల్లడించినారు. మొత్తానికి మనము పంచమాంగదళాల కదలికలను చాల జాగ్రత్తగా గమనించవలసి యున్నది. ఇటీవల మాస్కోలో కుదిరిన పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందముట్ల హర్షము ప్రకటించుచు ప్రపంచపు పరిస్థితి చాలవరకు మెరుగైనదని శ్రీ జవహర్లాల్ తమ ఆశాభావాన్ని వ్యక్తము చేసినారు. కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌లవలె మనది సంకుచితమైన, దురహంకార పూరితమయిన జాతీయవాదము కాదు అందుచేత శ్రీ నెహ్రూ స్పష్టీకరించినట్లు ప్రపంచ శాంతిని దృష్టియందు ఉంచుకొని మన విదేశాంగ విధానమును రూపొందించవలసి యుండును.

గుండెపోటు మరణాలు నిరోధించగల పరికరం

గుంటూరు, సెప్టెం 18

"ఇంటర్నల్ పేస్ మేకర్" అను పరికరంవల్ల గుండెపోటువ్యాధిలోమరణించకుండా నిరోధించగల అవకాశాలను నేడు స్థానిక జనరల్ ఆసుపత్రి హృదోగాలనిపుణుడు డా॥ పి. లక్ష్మణరావు పత్రికావిలేఖరులకు వివరించారు.

"ఇంటర్నల్ పేస్ మేకర్" అను పరికరం ఆరు సెంటీ మీటర్ల వ్యాసము గలిగి ఉండే కృత్రిమ విద్యుద్వాహక హృదయనాడిపట్టి. రెండేళ్ళ కొకసారి తిరిగి వేయవలసిన మైక్రో బ్యాటరీతో అది నడుస్తుంది.

ఈపరికరం విలువ రెండువేలరూపాయలకన్న యెక్కువే. దీనిని రోగి గుండె కాయవద్ద ఆపరేషన్ ద్వారా ప్రవేశపెడ్తారు. ఇలా ఒక ప్రయోగం ద్వారా చూడగా నిమిషానికి 13సార్లు కొట్టుకొనే ఆరోగి గుండె ఇప్పుడు 72 సార్లుకొట్టుకుంటూ అతడు ఆరోగ్యంగా ఉన్నట్లు డా॥ లక్ష్మణరావు చెప్పారు.

ఈ పరికరం స్విట్జర్లాండ్ నుండి తెప్పించబడింది. ఒకే ఒక పరికరము ఇప్పుడు భారతదేశంలో ఉన్నదట. ఇది వాడడంవల్ల వేరే శారీరక సమస్య లేమీ ఏర్పడవు. గుండెకాయ సరిగా పనిచేయనప్పుడే ఈపరికరం పనిచేస్తుందిగాని అది సరిగాపనిచేస్తుంటే ఈపరికరం బోక్యం ఏమీ ఉండదట కూడా.

ఇంజనీరింగ్‌కోర్సులో పార్టుటైము కోర్సుల ఆవశ్యకత: శ్రీనగేశ్

హైదరాబాద్, సెప్టెం 18

దేశంలో ఇంజనీరింగ్ లో పార్టుటైం మరియు కరెస్పాండెన్సీ కోర్సుల ఆవశ్యకత యెంతైనా ఉందని గవర్నర్ శ్రీ నగేశ్ నిన్న ఇక్కడ రక్షణ సాంకేతిక శిక్షణ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ గట్టిగా చెప్పారు.

గవర్నర్ ఇంకా ఇలా అన్నారు: "ఇంజనీర్లకు, సాంకేతికులకుశిక్షణగరపడములో గత దశాబ్దంలో సౌకర్యాలు బాగా విస్తృతమైనవి. అయినప్పటికీ వీరికొరత - ముఖ్యంగా నేటి అత్యవసర పరిస్థితిలో - శీఘ్రంగా ఉన్నది."

డిగ్రీ, మరియు డిప్లొమా స్థాయిలలోనూ సౌకర్యాలను విస్తృతపర్చడానికి తృతీయప్రణాళికలో ప్రాధాన్యం ఇవ్వబడిందని గవర్నర్ అన్నారు. సుశిక్షితులైన వ్యక్తుల అవసరం తీవ్రముగా ఉందని ఆయన తెలిపారు.

సాయంకాలం తరగతులలో శిక్షణ గరపడానికి గాను రక్షణ మంత్రిత్వశాఖ రెండేళ్లక్రితం పైలెట్ పథకము ప్రారంభించిందని, ఆతరగతులకు హాజరౌతున్న పార్టుటైం విద్యార్థులసంఖ్య వివిధ కేంద్రాలలో మూడు వేలవరకు ఉంటుందని అంచనా అని ఆయన అన్నారు.

అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. పి. పాయ్ సదస్యులకు స్వాగతం చెబుతూ ఈ పథకం ద్విముఖ ఉద్దేశ్యాలుగలదని అన్నారు. మొదటిది శిక్షితులయిన ఇంజనీర్ల సంఖ్యను అధికం చేయడము; రెండవది: సాయం తరగతులలో చేరడంద్వారా ప్రస్తుత ఇంజనీర్లు తమ అభ్యున్నతి మెరుగు పర్చుకోవడానికి దోహదం చేయడం.

అరేబియా మహాసముద్రంలో నౌకా విన్యాసాలు

ఎ. ఎన్. ఎస్. "మైసూర్", సెప్టెం 18

భారత దేశపు పశ్చిమ కోస్తాకు ఆవలగా మొన్న ఉదయం, భారత నౌకాదళానికి చెందిన ఫైటర్ విమానాలు, భారతనౌకాదళానికి చెందిన నౌకలతో జరిపిన వైమానిక "యుద్ధాన్ని" "రాష్ట్రమంత్రులు, ప్రభుత్వఅధికారులు మొదలైనవారు దర్శించారు. ఈవిన్యాసం మొత్తం 30 విముషాలసేపు జరిగింది.

కొచ్చిన్‌కు వాయవ్యంగా సుమారు 20 మైళ్ళ దూరంలో నౌకలు వుండగా "శత్రు" బాంబరు స్క్వాడ్రన్‌కు చెందిన రికన్నాయిసెన్స్, జలాంతర్గామి విధ్వంసక విమానం ఆకస్మాత్తుగా ఒక్కసారిగా వాటిపై "దాడి" జరిపింది. 11 డిస్ట్రాయర్ స్క్వాడ్రన్ తాలూకు నౌకలు, 14, 15, 16 ఫ్రిగేట్ స్క్వాడ్రన్‌లకు చెందిన నౌకలు, ఒక కూరియర్ నౌక, నౌకాదళానికి చెందిన సీహారీ విమానం, ఆల్లీ విమానం, సీలాండ్ విమానం, ఈ విమాన యుద్ధంలో పాల్గొన్నాయి.

భారత నౌకాదళ పతాకాధికారి రియర్ ఎడ్మిరల్ ఎ. కె. చటర్జీ ఆధ్వర్యంక్రింద అరేబియా మహాసముద్రములో యిప్పుడునిర్వహించబడుతున్న నౌకా విన్యాసాలలో తొలి విన్యాసాలలో యిదొకటి, నౌకాదళ నౌకలు కొచ్చిన్ నుంచి బొంబాయికి వెళ్ళుతున్న సమయంలో జరిగిన ఈ విన్యాసాల ప్రధాన లక్ష్యం, నౌకాయుద్ధములో నౌకలు, విమానాల ఉపయోగం, విధులను ప్రదర్శించటమే.

ఢిల్లీలో అధిక వర్షాలకు 5గురి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఢిల్లీనగరంలో తీవ్రముగా వర్షాలు కురిసిన పరిస్థితుల్లో విద్యుచ్ఛక్తి లోపాలవల్లను, ఇండ్లు కాలిపోవడం వల్లను 5గురు చనిపోయారు; వీరిలో ఒకతె స్త్రీ.

చనిపోయినవారిలో ఇద్దరు ఇండ్లు కూలినందున, ఇద్దరు విద్యుచ్ఛక్తి లోపంవల్ల చనిపోయినారు, మరొకరు రోడ్డు ప్రక్క చనిపోయి పడిఉన్నారు.

పాతఢిల్లీలో మొత్తం 40 ఇండ్లు కూలి పోయాయి. ఢిల్లీ సమీపానఉన్న రాజపూర్ గ్రామములో 70 ఇళ్ళు కూలినవి. నగరంలోరోడ్లన్నీ జలమయమైనాయి.

బందిపూర్ అగ్ని ప్రమాద బాధితులకు 10 లక్షల గ్రాంటు

కాశ్మీర్ ప్రధాని బక్షీ ప్రకటన

శ్రీనగర్, సెప్టెం 18

కాశ్మీర్‌లో గత శుక్రవారంనాడు జరిగిన బందిపూర్ అగ్నిప్రమాదంలో నష్టపడినవారికి కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ 10 లక్షల గ్రాంటును ప్రకటించారు.

ఢిల్లీ నుండి విమానంలో గులాం మహ్మద్ మొన్ననే ఇక్కడికివచ్చారు. తర్వాత ఆయన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ గ్రాంటును ప్రకటించారు. అంతేకాక అగ్ని ప్రమాద బాధితులకు 2 లక్షల ఘనపు టడుగు కలప కూడా మంజూరు చేయబడింది.

శ్రీ నంబూద్రిపాద్ పెకింగ్‌కు జారుకోలేదట

న్యూఢిల్లీ, సెప్టెం 18

మాస్కోకు వెళ్ళిన భారతకమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అక్కడి నుండి నెమ్మదిగా పెకింగ్‌కు జారుకున్నట్లు కొన్ని పత్రికలలో వెల్వడిన వార్తనిరాధారమని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తుతం భార్యాసమేతంగా మాస్కోలోనే ఉన్నారనీ ఆయన పెకింగ్ వెళ్ళే ఉద్దేశమేమీ లేదనీ ఆ ప్రకటనలో ఉంది.

లాతితిల్లావద్ద మళ్లీ పాక్ కాల్పులు

కరింగంజ్, సెప్టెం 18

అస్సాం - తూర్పు పాకిస్థాన్ సరిహద్దుల్లోని లాతితిల్లా ప్రాంతంలో మొన్న తూర్పు పాకిస్థాన్ తుపాకీదళానికి చెందిన కొందరు కాల్పులుజరుపగా ముగ్గురు చనిపోయారు. గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చారు.

కాశ్మీరు కుట్ర కేసు

కేంద్రానికి 2! లక్షలకు పైగా వ్యయం

న్యూఢిల్లీ, సెప్టెం 18

కాశ్మీరుకుట్ర కేసు విచారణ సందర్భంగా కాశ్మీరేతర రాష్ట్రాలనుండి వినియోగింపబడిన ప్రాసిక్యూషన్ న్యాయవాదుల ఫీజులకొరకు ఇతర ఖర్చులకొరకు కేంద్రం రు 2786644 లు వ్యయం చేసిందని రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలియజేశారు.

ఈ కేసు విషయంలో కాశ్మీరు రాష్ట్రానికి ఎంత ఖర్చయినదీ తెలియదనికూడా ఆయన చెప్పారు.

ఇండియా, పాకిస్థాన్లు యుద్ధానికే దిగితే -

అమెరికా చూస్తూ ఊరుకోబోదని

స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ టాల్బాట్ వివరణ

వాషింగ్టన్, సెప్టెం 18

భారత- పాకిస్థాన్‌లమధ్య యుద్ధమే చెలరేగే పక్షంలో అమెరికా తప్పకతగు చర్య తీసుకుంటుందనీ అయినా ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధమే అసంభవమనీ ఆగ్నేయాసియా వ్యవహారాల అసిస్టెంట్ సెక్రటరీ ఫిలిప్ టాల్బాట్ నిన్న యిక్కడ ప్రకటించాడు.

వాయిస్ ఆఫ్ అమెరికా బ్రాడ్‌కాస్టులో ఒక ప్రశ్నకు జవాబిస్తూ టాల్బాట్ ఈ సంగతి తెలిపాడు.

భారత దేశం దాడిచేస్తే అమెరికా ఆదుకుంటుందని పాకిస్థాన్‌కుహామీఇవ్వబడిలేదటకదా అనివిలేఖరిటాల్బాట్‌ను ప్రశ్నించగా పాకిస్థాన్ భద్రతపట్ల అమెరికా యెంత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్నదో పాకిస్థాన్ అధికారులకు తెలుసుననీ అలాగే ఇండియా విషయములో అమెరికా శ్రద్ధాసక్తులు ఇండియాకు తెలుసుననీ కాగా అసంభవమే కాగల ఇండియా- పాకిస్థాన్ యుద్ధమే సంభవిస్తే అమెరికా తప్పక లోక్యం తీసుకుంటుందనీ అన్నాడు.

ఇండియా, పాకిస్థాన్‌లకు యివ్వబడిన హామీల విషయంలో అనుమానాలకు తావేమీలేదని తానుభావిస్తున్నానని కూడా టాల్బాట్ అన్నాడు.

అమెరికా- పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు బెడిసినట్లున్నాయన్న విలేఖరి సూచనను ఆతడు అంగీకరించ లేదు. చైనా ప్రభుత్వం ఇండియాపై దాడి చేయడంవల్ల అమెరికా ఇండియాకు సాయంచేస్తే పాకిస్థాన్ అనుమానిస్తున్న వాతావరణాన్ని పోగొట్టాలని ఆయన ఇండియా - పాకిస్థాన్‌ల భద్రతకు కేవలం పాకిస్థాన్ భద్రతకు అమెరికాతీసుకుంటున్న చర్యలనుగూర్చిపాకిస్థాన్‌తో చర్చిస్తున్నామన్నాడు. స్టేట్ శాఖ అండర్ సెక్రెటరీ జార్జిబాల్ పాకిస్థాన్ వెళ్ళి అక్కడి నాయకులతో చర్చించాడనీ పాక్ విదేశాంగ మంత్రి భూటో వాషింగ్టన్ రానున్నందున ఆ చర్చలు మళ్ళీ కొనసాగుతాయనీ టాల్బాట్ అన్నాడు.

బాటూర్ అగ్నిపర్వతం ప్రేలుడు

50 మంది మృతి

జకార్తా, సెప్టెం 18

బాలిద్వీపంలోని 5500 అడుగుల ఎత్తుగల బాటూర్ అగ్నిపర్వతం ప్రేలి లావా ప్రవాహంవల్ల 19 గ్రామాలు తుడిచిపెట్టుకుపోయినట్లు తెలుస్తున్నది. ఇంకా అగ్నిపర్వతం లావాను వదులుతూనే ఉంది.

ఈ ప్రేలుడువల్ల 50 మంది చనిపోయారనీ, 200 మంది గాయపడ్డారనీ కూడా తెలియవస్తున్నది.

ఇబ్బందుల్లో ఉన్న సంస్కృత విద్వాంసులకు గ్రాంట్లు

కేంద్ర సంస్కృత వ్యవహారాల మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెం 18

ఇబ్బందులలో ఉన్న సంస్కృత విద్వాంసులకు తృతీయ ప్రణాళికా కాలంలో సంవత్సరానికి కనీసం రూ 1800 ల ఆదాయం లభించే విధంగా నెలనెలా గ్రాంట్లు ఇస్తారు. స్వచ్ఛంద సంస్కృత విద్యా సంస్థలకు, సంస్కృత గురుకులాలకు, సంస్కృత పత్రికలకు, రచయితలకు ప్రచురణ సంస్థలకు సంస్కృతంపై రచించిన పుస్తకాలు ప్రచురించే నిమిత్తం గ్రాంట్లు మంజూరు చేస్తారు.

ఇటీవల కేంద్ర సంస్కృత వ్యవహారాల మండలి పూనా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి.వి. పొట్దార్ అధ్యక్షత క్రింద సమావేశమై ఇలా గ్రాంట్లు ఇవ్వాలని ప్రధానముగా సిఫార్సు చేసింది. ముద్రిత ప్రతులు అందుబాటులోలేని అతిముఖ్యమైన సంస్కృత గ్రంథాలను విశ్వవిద్యాలయాలు, అర్హతగల ఇతర సంస్కృత విద్యా సంస్థలు లేదా ప్రచురణ సంస్థలు పునర్ముద్రించే నిమిత్తం తాము సిఫార్సు చేసిన కొన్ని పుస్తకాల జాబితాను ఈ మండలి ప్రభుత్వానికి అందచేసింది. సంస్కృతంపై రచింపబడిన అనేక గ్రంథాలను ప్రభుత్వం కొనుగోలు జరపాలని కూడా ఈ మండలి సిఫార్సుచేసింది.

దేశంలో సంస్కృత విద్యా ప్రచారము, వ్యాప్తికి సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించి ఈ మండలి రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ రాష్ట్రాలలో సంస్కృత విద్యా ప్రచారం, వ్యాప్తి నిమిత్తం తాము రూపొందించుకొన్న ముఖ్యమైన పథకాలను అమలు పరచడానికి వీలుగా కేంద్ర ప్రణాళికా పథకాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్లు ఇచ్చే ఏర్పాటు కూడా చెయ్యవచ్చునని సిఫార్సు చేసింది.

బొంబాయి యూనివర్సిటీ సైన్స్ ఫ్యాకల్టీడీన్

బొంబాయి, సెప్టెం 18

పాంజిలోని ఆస్ట్రో - సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వై. వి. లావాండే నిన్న బొంబాయి యూనివర్సిటీ సైన్స్ ఫ్యాకల్టీడీన్‌లో ఏకగ్రీవంగా యెన్నికైనారు.

సేల్ టాక్సు నిబంధనల సవరణ

నిజామాబాద్‌లో జరిగిన వ్యాపారస్తుల మహాసభ తీర్మానం

[గోలకొండపత్రిక విలేఖరి]

నిజామాబాద్, సెప్టెం 18

నిజామాబాద్‌లో ఈ నెల 14వ తేదీన శ్రీ వి. కిషన్‌లాల్ అధ్యక్షతన వ్యాపార సమ్మేళనమునకు హాజరైన ప్రతినిధులు సేల్ టాక్సు సవరణ గురించి వివరముగా చర్చించినారు. మళ్ళీ తిరిగి 15వ తేదీ సమావేశమయి సేల్స్‌టాక్సు సవరణ బిల్లుకు సంబంధించిన తీర్మానములు మరికొన్ని ఇతర తీర్మానాలుఆమోదించినారు. ఈసమావేశమునకు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త, శ్రీ కల్వసూర్యనారాయణ, శ్రీసత్యనారాయణ (ఆంధ్రప్రదేశ్ గేన్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి) శ్రీ కె. రత్నం హాజరైనారు. రెండు రోజుల మహాసభ సాంస్కృతిక కార్యక్రమముతో అంతమైనది. మహాసభకు తెలంగాణాల జిల్లాలలోని ముఖ్యపట్టణాలనుంచివ్యాపారస్తులు వచ్చినారు. మహాసభ ఆమోదించిన తీర్మానముల వివరాలు ఇవి:

సేల్స్‌టాటాక్సు అధినియమమునకు చెందిన అనేక ముఖ్యసూత్రములు స్పష్టముగా నున్నవి. సేల్స్‌టాక్సు అధినియమము నమలుపరుచుటలో పన్నుల వసూలుచేయు అధికారులకు చాలా అధికారము లొసగబడినవి. ఈ కారణమువలన సంబంధితాధికారులు వారికిష్టమువచ్చిన విధంగా అర్థములనా సూత్రముల నుండి లాగుదురు. మరియు వారికిష్టమువచ్చినట్లు ఉచితముగనో అనుచితముగనో అధికాధికముగా పన్నుల విధించుటకు ప్రియత్నింతురు దీనివలన వర్తకులు చాలా ఇబ్బందులకుగురి కావలసివచ్చుచున్నది- దీనివలన భ్రష్టాచారము గూడ పెరుగుచున్నది. కనుక; ఈ మహాసభ నియమములతి స్పష్టముగా నుండవలెనని, అధికారులు వ్యాపారులకు కష్టము గల్గించుటకు అధికార దుర్వినియోగం చేసిన వారిని ప్రభుత్వం వారికి వ్యతిరేకముగా చర్యతీసికొనవలెననియు కోరుచున్నది అవసరమైనప్పుడు వర్తకులు కోరినప్పుడు అధికారులు సమాధానములిచ్చునట్లు చూడవలెను. ఈ సమాధానములు వర్తకులు కోరిన తేదీ నుండి వారంలోగా ఇచ్చుటకు నియమమేర్పరచవలెను.

అసెస్మెంట్ సంవత్సరం

ఇన్‌కంటాక్సు అధినియమమువలెనే వ్యాపారుల సౌకర్యములననుసరించి అసెస్మెంటు సంవత్సరమునుంచి ఎన్నుకొను అధికారం వర్తకుల కివ్వవలెను. ప్రస్తుతము అసెస్మెంటు సంవత్సరంగా ఆర్థిక సంవత్సరము మాత్రమే స్వీకరించబడినది. వర్తకుల అసెస్మెంటు సంవత్సరమును దీపావళి నుండిగాని మరొక దినమునుండిగాని అమలుజరుపుతూ వస్తున్నారు. ఈ అసెస్‌మెంటు సంవత్సరము అటు ప్రభుత్వము వారికి ఇటు వర్తకులకుబాధగాఉన్నది. ప్రస్తుతంఒక అసెస్‌మెంటు సంవత్సరమునకు వర్తకులు తమలెక్కలలో పాతఖాతాలను కొత్తఖాతాలను చూపించవలసివచ్చు చున్నది. ఇట్లు చేయుటలో అటు అసెస్‌మెంటు అధికారులకు లెక్కల పరిశీలించడములో ఇటు వర్తకులకు లెక్కలు రాయుచేయుటలో రెండింతలు పరిశ్రమచేయవలసివచ్చుచున్నది. ఈ విషయముపై అనేక వాదోప వాదములు జరిగినను ప్రభుత్వమీవిషయమును శ్రద్ధగా,జాగ్రత్తగా విచారించలేదు.

కావున, ఈ విషయముపై తిరిగి కూలంకషముగా విచారించవలెనని కోరుచున్నాము. ఇట్లు చేయుటవలన ప్రభుత్వాదాయముపై ప్రభావము పడకు దగనే వర్తకులకు ప్రభుత్వానికి గల్గు అసౌకర్యము దూరమగును. ఈ పద్ధతిని విలైంత శీఘ్రంగా అమలు చేయవలెను.

ఈ నాడు సేల్స్‌టాక్సుకు సంబంధించిన పద్ధతులు అనేక విధములుగా నున్నవి. ఒక పద్ధతిననుసరించి సరకును కొనుటయందు టాక్సు విధించబడును. మరొక పద్ధతిననుసరించి సరకును మొదటి కొనుగోలునందో చివరి కొనుగోలునందో టాక్సు విధించబడుచున్నది. ఇట్లే అమ్మకమునందు, చివరి అమ్మకమునందు టాక్సు విధించబడుచున్నది. ఇంకా సింగల్ మల్టిపల్ మొదలగు నవియును ఇట్టివే. ఈ పద్ధతుల వలన ఒకటికంటే ఎక్కువ సరుకుల వ్యాపారముచేయు వారికిని, కిరాణా వర్తకులు,హోల్ సేల్ వర్తకులకునుచాలా ఇబ్బందులు గలుగుచున్నవి. చివరకు కిరాణా, రిటేల్ వర్తకుల లెక్కలు తుదిరూపము నొందుటకూడ అధికారుల అభిప్రాయముపై ఆధారపడినది. అందువలన ఈ టాక్సు మొదటి కొనగోలునందుగాని లేదా అమ్మకపు పాయింటుమీదగాని ఒక పద్ధతి ననుసరించి విధించవలెను.

సేల్స్‌టాక్సు అధినియమంననుసరించి ఇండ్లలో ప్రవేశించుట, తనిఖీ చేయుట వర్తకులకవమానకరమైన విషయము. పౌరస్వాతంత్ర్యమునకును విరుద్ధము తనిఖీచేయువారంటులేకుండా,సి.టి.ఒ. కంటేచిన్న అధికారులు ఇండ్లలోప్రవేశించితనిఖీచేయఅధికారముండగూడదు. ఈతనిఖీ కూడ ఏ పరిస్థితిలోనసూర్యాస్తమానమైనపిమ్మటజరుపబడకూడదు.

ధాన్యములపై పన్ను-ఎక్కువ పన్నునుంచి విముక్తి

ఈ మహాసభ క్రింద సూచించిన విధముగా సేల్స్‌టాక్సు నియమములందు సంస్కరణములు కోరుచున్నది. 1- ఆహార ధాన్యాలపై పొరుగురాష్ట్రాల కంటే ఎక్కువ గలదు. కావున ధాన్యములుమరియుఇతరవస్తువులపై 1/శాతం మల్టిపల్ టాక్సుకంటే ఎక్కువవిధించగూడదు. 2- టాక్సుతో 30000వరకు వర్తకునకు విముక్తి గలదు మరియు డి.సి.టి.ఒ.కులర్‌తుల టర్నోవర్ వరకు తీర్మానించు అధికారము పూర్వావలెనే ఉండవలెను. 3- సేల్స్‌టాక్సు అధినియమమునందు అప్పుడప్పుడు జరుగు మార్పులను ఇంగ్లీషుతోపాటు హిందీ, తెలుగు, భాషలలో గూడ ప్రచురించవలెను.

4- ఆంధ

మూసాపేటలో గ్రామపంచాయతి భవన ప్రారంభోత్సవం

[స్వ. వి]

మూసాపేట, సెప్టెం 18

మూసాపేట గ్రామములో జిల్లా పరిషద్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రా రెడ్డి యీనెల 12వ తేదిన పంచాయతి భవన ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీయుతులు శ్రీ సుజ్ఞానేశ్వర్ రావు - ప్రధానోపాధ్యాయులు, శ్రీ గంట నారాయణ- విద్యాకమిటీ అధ్యక్షులు స్వాగతము చెప్పారు. విద్యార్థులు వందన సమర్పణ చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ దత్తగిరి ఖురేషి పంచాయతి సమితి భవనానికి ప్రారంభోత్సవము జరిపారు. విద్యార్థులు క్రమశిక్షణను వదిలి ప్రవర్తించినచో ప్రభుత్వము కఠినచర్య గైకొనుటలో సందేహించదని ప్రధానోపాయులు తెలిపారు.

మూసాపేట గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుజ్ఞానేశ్వరరావు ఆధ్వర్యాన ఒకరాత్రి పాఠశాల వయోజనుల విద్యాభివృద్ధికై నిర్వహించబడుతున్నది. ఈ పాఠశాలలో ప్రస్తుతము 47 గురు వయోజనులు విద్య నభ్యసిస్తున్నారు.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది బీదవిద్యార్థులకు ప్రతిదినము మధ్యాహ్నము భోజనము ఉచితముగా పెట్టబడుచున్నది.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగి ఈ క్రింది వారు ఎన్నుకోబడిరి: అధ్యక్షుడు శ్రీ రాజేందర్; సహాయాధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి; కార్యదర్శి శ్రీ వెంకటయ్య; సహాయ కార్యదర్శి కె.జి. నారాయణాచారి,

---

ఎలిజబెత్ రాణి గర్భవతి

లండన్. సెప్టెం 18

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ గర్భవతిగా ఉన్నట్లు బకింగ్‌హాం రాజప్రాసాదం నుండి ప్రకటన వెల్వడింది.

ఎలిజబెత్ రాణి వయస్సు 37 సంవత్సరాలు. ఇప్పుడు ఆమెకు ముగ్గురు సంతానం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఆమె సింహాసనమెక్కి బ్రిటన్ రాణిగా పరిపాలిస్తున్నది.

పాల్వాయి సహకార గ్రేడ్ బ్యాంకు మహాసభ

దేవరకొండ, సెప్టెం 18

శ్రీ రామచంద్రయ్య అధ్యక్షతన 15వ తేదీన పాల్వాయి సహకార గ్రేడ్ బ్యాంకు మహాసభ జరిగింది. మొదలు వార్షిక నివేదిక శ్రీ సత్యము (ఈ సెక్రెటరీ) సమర్పించారు. 1963-64 బడ్జెట్ ఏకగ్రీవముగా అంగీకరించబడినది. ఈ దిగువ ప్రకారము కార్యకర్తలు ఎన్నికయినారు. శ్రీ శంకర్ రావు [అధ్యక్షులు] శ్రీ సత్యము [కార్యదర్శి] శ్రీ సీతారాం రావు, మల్లారెడ్డి, నారాయణ్ రెడ్డి మెం॥ శ్రీ కొండల్ రావు సభలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెల్పారు. ఈ పొసైటీ దేవరకొండ తాలూకా నల్లగొండజిల్లాలో చాలా ప్రాముఖ్యం వహించినదని కొనియాడుచు ఈ సంఘములో 50 పుట్ల ధాన్యము రూ. 5000 నగదువున్నదని ప్రస్తావించారు.

పసిబాలిక శవం

ఈనెల 15వ తారీకున దేవరకొండలో కొత్తఅంగడి సమీపము లో "సువర్ణముఖ" కాల్వలో సుమారు 9 నెలల బాలిక శవము కనబడినది. స్థానిక పోలీసులు పంచనామా చేసిరి. పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

దేవరకొండ చేనేత సహకార సంఘం వార్షిక సభ

దేవరకొండ చేనేత సహకార సంఘం 14వ వార్షిక మహాసభ ఈనెల 30న జరుగును. శ్రీ కొండాలక్ష్మణ్ [ఆంధ్ర ప్రదేశ్ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు] సభను ప్రారంభిస్తారు. శ్రీ శిలువేరు సాంబయ్య [దేవరకొండ చేనేత సహకార సంఘ అధ్యక్షులు] అధ్యక్షత వహిస్తారు శ్రీ యం కొండల్ రావు [కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు], శ్రీ ఆర్. వి. జి. సిద్ధాంతి [జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షులు], శ్రీ మధురం నర్సయ్య (జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి), శ్రీ శాయిని శ్రీశైలం (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) ఉపన్యసిస్తారు. కార్యదర్శి నివేదిక, 63-64 నూతన సంవత్సర బడ్జెట్ ఆమోదం, 36వ నియమావళి సవరణ, నూతన కార్యవర్గపు ఎన్నికలు జరుగును.

ఇండొనీషియా, ఫిలిప్పీన్స్‌తో మలేశియా తెగత్రెంపులు

కౌలాలంపూరు, సెప్టెం18

ఇండొనీషియాతో నూతన మలేశియా సమాఖ్య దౌత్య సంబంధాలను తెగత్రెంపులు చేసుకుంది. ఫిలిప్పీన్స్ నుండి కూడా మలేశియా దౌత్య ప్రతినిధి వాపసు పిలిపించ బడగలదని నిన్న మలేశియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ ప్రకటించాడు,

మలేశియా సమాఖ్య గత సోమవారం నాడు అవతరించిన అనంతరం 24 గంటలల్లోనే మలేశియా మంత్రి మండలి అత్యవసర సమావేశం జరిపి ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

సుమత్రాలోని మేడాన్‌లోగల మలేశియా కాన్సులేట్ కార్యాలయం కూడా మూసివేయబడుతున్నట్లు టుంకుఅబ్దుల్ రహమాన్ వెల్లడించారు.

మలేశియాతో ఇండొనీషియా ప్రభుత్వా తగు కారణాలేకు డానే దౌత్య సంబంధాల్ని తెగద్రెంపులు చేసుకున్నందున ఈ నిర్ణయాన్ని మలేశియా ప్రభుత్వం తీసుకోవలసివచ్చినట్లు టుంకు అన్నాడు. మలేశియాలో కలిసి సమాఖ్యగా ఏర్పడిన కొత్త రాజ్యాలమూలముగా మలేశియా స్థాయిలోగాని గుర్తింపులోగాని మార్పేమీరాలేదు. కాబట్టి నూతన రాజ్యాలగా మలేశియాను గుర్తించాలని మలేశియాఅభ్యర్థించనక్కరలేదని టుంకు అబ్దుల్ రహమాన్ అన్నాడు.

దౌత్యసంబంధాలు తెగత్రెంపులైనందున ఇండొనీషియా, ఫిలిప్పీన్లతో మలేశియా వ్యవహారాలు నిర్వహించేందుకు ఛాయి ప్రభుత్వాన్ని అభ్యర్థించామని టుంకు తెలియజేశాడు.

నిన్న వెయ్యిమంది మలేశియమలు పోలీసుల్ని తోసుకొనివెళ్ళి ఇండొనీషియా దౌత్య కార్యాలయంపై దాడి జరిపి దానిలో కొంత భాగాన్ని తగులపెట్టారు. కట్టెతో నిర్మించబడిన కాన్సులరు కార్యాలయం తగులబడిపోయింది. దౌత్యభవనంమీద రాళ్ళు ఇటుకలు రువ్వబడ్డాయి. మందుగుండు సామగ్రికూడా దువ్వబడింది. పైళ్లు, డా॥ సుకర్నో ఫోటోలుకూడా తగులపెట్టబడ్డాయి.

కొండాపురం విద్యార్థి సంఘ ఎన్నికలు

కొండాపురం, సెప్టెం 18

కొండాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1963-64 సంవత్సరానికి విద్యార్థి సంఘ ఎన్నికలు శ్రీ ఎల్. నర్సయ్య, (ప్రిఫెక్టోరియల్ అధ్యక్షులు) అధ్యక్షతన ఈ నెల 18వ తేదీన జరిగినవి. ఈ దిగువ పేర్కొనిన విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

ఉపాధ్యక్షుడు:- యన్. మల్లయ్య
కార్యదర్శి:- కె. బాలయ్య సహాయ కార్యదర్శి:- కె. ఈశ్వరయ్య ఆటల కార్యదర్శి:- చెన్నారెడ్డి సాంస్కృతిక కార్యదర్శి:- విఠల్.

ఎల్లారెడ్డిలో వస్త్రషాపుల ప్రారంభోత్సవం

(మా. వి.)

ఎల్లారెడ్డి, సెప్టెం 18

తాలూకా ఎల్లారెడ్డి పంచాయతి సమితిలో ఈ నెల 11వ తేదీ నాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎల్. కేవళరెడ్డి లక్ష్మీ వర్క్‌షాపునకు ప్రారంభోత్సవం జరిపారు.

బి.డి.వో. శ్రీ ఘన్‌శ్యామ్‌లాల్ కపూరు హరనాథ్ బరన్ వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ సభకు శ్రీ యస్. లక్ష్మాగౌడు (టి. సి. సి అధ్యక్షులు). శ్రీ మాబుసన్ సాబు శ్రీ కొనేన్ రావు కుంకర్లి, శ్రీ నాగభూషణ్ రావు (ఎం.సి.సి. ప్రెసిడెంట్) గ్రామ సర్పంచులు ఎల్లారెడ్డి తాలూకా వర్తకసంఘ అధ్యక్ష కార్యదర్శులు మున్నగువారు పాల్గొన్నారు.

శ్రీ నెహ్రూ ప్రయాణానికి ప్రావదా పత్రికలో ప్రధాన స్థానం

మాస్కో, సెప్టెం 18

లోకసభలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఈ నెల 16 వ తేదీన అంతర్జాతీయ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ కావించిన ప్రసంగాన్ని ప్రావదా పత్రిక ప్రధానముగా ప్రచురించి ది.



హైదరాబాద్-ఎ

శుక్రవారం సెప్టెంబరు 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: స్వాతితిరునాళ్ దేవి కీర్తనలు, 6-55 సూక్తి ముక్తావళి; ఖురాన్-ఇ-షెరీఫ్ 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము (విజయవాడనుండి రిలే), 7-30 వి.బి కనకదుర్గ; వయోలిన్, 7-45 డి. శంకరాభాయ్: ఖయాల్, 8-00ఆం-వా, 8-15 దేశభక్తిపాటలు: బృందగానం, 8-30 కర్ణాటక సంగీతం రంగాచారి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, విజయవాడనుండి రిలే), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-40 హిం.వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-30 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (ఉర్దూ), 7-45 కర్ణాటక సంగీతకచేరి మద్రాస్ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9.00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అంతిమ విజయం సంగీతనాటిక రచన లసూనా సంగీత: రజని, 9-45 డి. శంకరాబాయ్: ఖయాల్, 10-00 సుల్తాన్ ఖాన్: సారంగి, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

కడప

262.1 మీ (1190 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 2-00 వాతావరణ సూచన, కర్ణగంరంగాచారి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం (మద్రాసునుండి రిలే) 7-45 హైదరాబాదు ఎవలె, 9-15 భారత్-చైనాభూతం, 9-25 విరామ సంగీతం, 9-45 సంగీత త్రిమూర్తుల దేవీ కీర్తనలు విలయవిధ్వంసులు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాదునుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 వోలేటి వెంకటేశ్వర్లు, 8-00 ఆం-వా, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి స్త్రీలకార్యక్రమము 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకార్యక్రమము, గ్రామీణ రేడియోగోష్ఠి హరిజనాభ్యున్నతి-నంబూరి శ్రీనివాస్ రావుతో పరిచయము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము బావగారికబుర్లు, 7-30 జయభేరి రూపకం, (మద్రాసునుండి రిలే) 7-45 సంగీతకచేరి (మద్రాసునుండి రిలే) 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతము, 9-25 స్వరలహరి, 9-30 నాటిక (హైదరాబాదు నుండి రిలే,) 9-45 వోలేటి వెంకటేశ్వర్లు, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.



మలేసియాసమాఖ్యలో చేర్చుకోబడిన ప్రాంతాలు పైచిత్రంలో చూపించబడినవి

మంచినీటిసరఫరా పథకాలకై జీవితభీమా సంస్థనుండి రాష్ట్రానికి 57 లక్షల ఋణం

హైదరాబాద్, సెప్టెం 18

జీవితభీమా కార్పొరేషన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కొన్ని నగరాలలో మంచినీటి సరఫరా పథకాల నిమిత్తం 57 లక్షల రూపాయలు ఈ యేడాది ఋణంగా ఇవ్వనిర్ణయించినట్లు నిన్న రాష్ట్ర పురపాలక వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య విలేఖరులకు చెప్పారు.

ఈ ఋణం వినియోగించుకొని మంచినీటి సరఫరా పథకాలకయ్యే 60 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుందనీ మిగతా 40 శాతం వ్యయాన్ని ఆయా మున్సిపాల్టీలు భరించాల్సి ఉంటుందనీ శ్రీ ఆలపాటి తెలియజేశారు.

నగరాలలోనూ, పట్టణాలలోనూ బృహత్పరిణామిక అమలునకుగాను కేంద్రమందునా రాష్ట్రాల్లో కూడా ఆవృత్త నిధులను ఏర్పాటు చేయాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన స్థానిక స్వపరిపాలనాభివృద్ధి మండలి సూచించినట్లు మంత్రి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాలకు బృహత్పరిణామికలుతయ్యారయ్యాయనీ అనంతపూరు, కర్నూలు, రాజమండ్రి, ఏలూరునగరాలకు తయారవుతున్నాయనీ మంత్రి తెలిపారు. ప్రణాళికకు కేటాయించిన నిధుల నుండికాక ఇతరత్రా ధనాన్ని యీ మంచినీటి పథకాలకు, మురుగునీటి పారుదల పథకాలకు వినియోగించాలన్న ఆంధ్రప్రదేశ్ అభిప్రాయాన్ని స్థానిక స్వపరిపాలనాభివృద్ధి మండలి అమోదించిందనీ ఆ దృష్ట్యా నాల్గో ప్రణాళికలో మున్సిపాల్టీలకు యీ పథకాలకుగాను వేరుగా నిధుల్ని కేటాయించే విషయం ఆలోచించబడుతుందనీ శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు నిర్ణీత జిల్లాలలో కొన్ని గ్రామాలను ఎన్నుకొని చవుక ధరలతో నిర్మాణాకాగల వసతి వాడల నమూనా పథకాలను అమలు జరుపాలని తలపెడుతున్నట్టు కూడా శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తెలిపారు. ఇందుకై 5 లక్షలు కేటాయించబడినట్లు కూడా ఆయన చెప్పారు. ఈ నమూనా వసతి వాడల పథకాన్ని ఆయా జిల్లా పరిషత్తులు నిర్వహిస్తాయన్నారు. ——

బొంబాయి ఫిలిం ప్రముఖుల ఇండ్లు, స్టూడియోల సోదాలు

అభ్యంతరకర సాక్ష్యాధారం లభించలేదని శ్రీనందా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 18

ఇటీవలబొంబాయిలో ఫిలింనటుడు దిలీప్ కుమార్, నిర్మాతబిమల్ రాయ్, రాజ్‌బన్స్ ఖన్నాల గృహాలను స్టుడియోలను సి. ఐ. డి. వారు శోధించిన సందర్భంగా అభ్యంతరకరమైన సాక్ష్యాధారాలేమీ లభించలేదని నేడు లోకసభలో కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ నందా పార్లమెంటు చెప్పారు.

ఈ జవాబు అనంతరం అనేకమంది అనుబంధ ప్రశ్నలు వేశారు. దర్యాప్తు ఇంకా సాగుతున్నదనీ ఇదుకు సంబంధించిన ఇతర వివరాలను తాను ప్రకటించజాలననీ శ్రీ నందా అన్నారు.

కలకత్తా పోలీసు సి. ఐ. డి. ఆధ్వర్యాన బొంబాయి ఫిలిం ప్రముఖుల ఇళ్లు, స్టుడియోలు సోదా చేయబడ్డాయి. కేంద్ర ప్రభుత్వ యంత్రాంగానికి ఈ సోదాలతో ఏమీ సంబంధంలేదనీ శ్రీ నందా ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

అంతకు మునుపు శ్రీ కృష్ణమీనన్ మరి 9 మంది వేసిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నందా కలకత్తాలో అరెస్టయిన అజిజుల్ ఇస్లాం చెప్పిన కొన్ని విషయాలు ఆధారంగా ఆగస్టు 31 న బొంబాయిలో సోదాలు జరిగాయన్నారు. ఈసోదాలు దిలీప్ కుమార్ సోదరుడు నాసిర్ ఖాన్ ఇంట, మోహన్ పిక్చర్సులోనుకూడా జరిగాయి.

నవంబర్ 9న శాసన సభల సమావేశం

హైదరాబాదు, సెప్టెం 18

నవంబర్ 9వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండల సమావేశం కానున్నట్టుసూచనలు కన్పిస్తున్నాయి, తొలిరోజున రాష్ట్రగవర్నరు ఉభయసభల సభ్యులనుద్దేశించి ప్రసంగించగలరని తెలుస్తున్నది.

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయములో చిత్రకళితా ప్రసంగము ఈ నెల 19వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు గద్వాల సంస్థానకవులు శ్రీ పోకూరి కాళీపత్యవధాని నిర్వహిస్తారు.

రాష్ట్రమంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు అధ్యక్షత వహిస్తారు,

మున్సిపల్ కాంగ్రెసు పార్టీ అత్యవసర సమావేశం

జరపాలని 11 మంది అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెం 18

మున్సిపల్ కాంగ్రెసు పార్టీ అత్యవసర ప్రత్యేక సమావేశం జరపాలని కోరుతూ 11 మంది సంతకం చేసిన పత్రం పార్టీ కార్యదర్శి శ్రీ కె. వి. పండరినాథ్‌కు అందజేసినట్లు తెలుస్తున్నది.

సంతకాలు చేసిన వారిలో మాజీ మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు, మాజీ డిప్యూటీమేయర్ శ్రీ జయాచారి, శ్రీ యన్. బాబూరావు, డి. సత్యనారాయణశాస్త్రి, ర జీత్‌సింగ్, శాశీరామ్‌లు వున్నారు.

1963-64 సంవత్సరానికి గాను పార్టీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి స్థాయిసంఘానికి పార్టీ సభ్యుడిని ఎన్నుకోవడానికి బనారసీలాల్ గుప్తా స్థానే. సమావేశం కావాలనీ వారు ఆ పత్రంలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

వాకాడులో హైస్కూలు భవనాలు

వాకాడు, సెప్టెం 18

మద్రాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టరు ఆల్బర్టుబి ఫాంక్లిన్ నెల్లూరు జిల్లా వాకాడు ఎస్.వి.ఎల్. సి.ఇ.ఎఫ్. హైస్కూలు ఇంగ్లీషు సాహిత్య సంఘానికి సెప్టెంబరు 19 సాయంత్రం 6 గంటలకు ఆ స్కూలు కొత్త బాలికల హాస్టలు ఆవరణంలో ప్రారంభోత్సవం చేస్తారు.

దక్షిణ ఆంధ్ర బూథరన్ చర్చి ఎడ్యుకేషన్ బోర్డు చైర్మన్ రెవరెండ్ విలిరు విలియమ్ ఎన్. వైజ్ ఆ రోజు సాయంత్రం భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. బాలికల హాస్టలుకొత్త భవనాలకు డాక్టరు సి.డబ్ల్యు. ఓబెర్ డార్ఫరు ప్రారంభోత్సవం చేస్తారు ఈ ప్రాంతంలో హరిజనాభ్యుదయానికి కృషిచేసిన సర్వశ్రీ యు. సుబ్రహ్మణ్యశాస్త్రి చిత్రపటాన్ని అధ్యక్షత నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం.వి.రాజగోపాల్ ఐ. ఏ. ఎస్. ఆవిష్కరిస్తారు.

నేటిరాత్రి నేటిరాత్రి

అనన్య సామాన్యమైన వినోదముతో నిత్యము వేలాది ప్రేక్షకుల దాకర్షించుచున్నది.

సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను,
దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు రీగల్ - బారంగాబాద్

—రమేశ్ ఫిల్మ్స్ విడుదల

నేడే చూడండి! — ఆనందించండి!!

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-45 — ఆటలు: 6-00, 9-30.

వి.యస్.యస్ ఫిల్మ్స్

జ్ఞానేశ్వర్ (తెలుగు)

—బాక్సాఫీసు పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎతులాది ప్రేక్షకులుయాచి తన్మయులైన ఈ చిత్రం సంగీతానికి, వినోదానికి, అద్భుత నటనకూ మణిపూస.

చెంచులక్ష్మి (తెలుగు)

దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

కమల్ టాకీస్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-30 మరియు 9-30.

భాస్కర్ ప్రొడక్షన్సు చిత్రం:

బ్రతుకు తెరువు

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా॥ శ్రీరంజని, సావిత్రి, సూర్యకాంతం, హేమలత, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, వెంకట్. —హాణి విడుదల

రేపు సా॥ 3-30 గం. (మామూలు ఆటలతో) గొప్ప విడుదల

బలవత్తరమైన సాహసోపేత సన్నివేశములుగల అసమాన చిత్రరాజము.

కమల్ అమ్రోహీస్:

మహల్ (కొత్త ప్రింటు)

తా: అశోక్‌కుమార్, మధుబాల, విజయలక్ష్మి, కుమార్.

నారంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

1945 కంటోన్మెంట్ ఎలక్టోరల్ నిబంధనల

13 నిబంధన ప్రకారం ప్రకటన

సికింద్రాబాద్ కంటోన్మెంట్ తుది ఎన్నికల జాబితాలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ప్రచురించబడి యున్నవని ఇందుమూలమున ప్రజలకు తెలుపనైనది.

సికింద్రాబాద్, కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం, 15-9-1963. (సం) ఎన్. ఎస్. ఆహువాలియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్.

10 సంవత్సరాల డిఫెన్స్ డిపాజిట్ సర్టిఫికెట్లు

దరఖాస్తులను హెడ్ పోస్టాఫీసులలోను సబ్ పోస్టాఫీసులలోను

మరియు

రిజర్వు బ్యాంకు కార్యాలయాలలోను, స్టేట్ బ్యాంకు, దాని సబ్సిడియరీ బ్యాంకులలోను, బ్రెజరీలు మరియు సబ్ బ్రెజరీలలోను తీసుకొంటారు.

ఈ సర్టిఫికెట్లను కొని పన్నులేని 4½ శాతం సాలుసరి వడ్డీని సంపాదించండి

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-63/217

రేపు సా॥ 3-30 గం. మ్యాట్నీతో ప్రారంభం

ఊడలమర్రికి కట్టివేసిన ఆ పతివ్రతను కాపాడేవారే లేరా?
ఉన్నారు....ప్రతి ఊడా ఒక నాగుబామై బుసకొట్టడం చూడండి!
అడుగడుగునా అత్యద్భుత సన్నివేశాలు, ఆశ్చర్యకర దృశ్యాలుగల
మహత్తర చిత్రం!!!

అలంకార్ చిత్రా (హైదరాబాద్) సమర్పించు:

నాగదేవత (తెలుగు)



దర్శకత్వం: శాంతిలాల్ సోని. సంగీతం: కోదండపాణి.
తా: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజన్ శర్మ.

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

8వ సంయుక్తవారం!

దేవుడు: హైదరాబాద్ • అంజలి: సికింద్రాబాద్
మరియు రాంధ్రలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

మానవ సేవయే మాధవ సేవగా యెంచి
ఉన్మత్తుడైన వ్యక్తికి ఉజ్వల రూపం ప్రసాదించిన గాథ
నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పునరన్న
నవయుగ
బ్యానర్: ఎవి. సుబ్బారావు దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

రేపు మధ్యాహ్నం 12-30 గం. గొప్ప విడుదల

చింతలు! వినోదాలు! ప్రేమ- ప్రణయసన్నివేశ పాటలు- మాటలతో
నిలిగి తలుపెట్టే కమనీయ సన్నివేశాలతో చిత్రం.

రావల్ ఫిలిమ్స్:

దిల్ హి తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సరితాఛటర్జీ, షీలానిత్నిస్, జానీలు పద్మిని, ప్రియదర్శిని ఆగ.

దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, అండ్ సి. ఎల్. రావల్

సంగీతం: లక్ష్మీకాంత్. — పాటలు: సాహిర్.

ఒకే థియేటర్లో: జమ్ యిట్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలో శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం.
అడ్వాన్స్ బుకింగ్: రెండు థియేటర్లలో ఉదయం 11-0 నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటల వేళలలో హెచ్చు తరగతులకు.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

Edited printed published by N. Narotham Reddy
M. A. for the Golkonda publications Ltd at golkonda
printning press Hyderabad A. p.

మెసర్స్ కల్యసూర్యనారాయ

ఉస్మాన్ సాహెబ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, సెప్టెం 18
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులువియ్యం	56-00 60-00
గుజ్జలు	62-00 63-50
19 నెంబర్లు	55-00 58-50
దొడ్డువియ్యం	52-00 58-50
బసంగి	58-00 60-00
నానకరాములు	60-00 64-00
బంగారు తీగెలు	70-00 72-00
గొట్టెవియ్యం	48-00 51-00
24 నెంబర్లు	69-00 71-00
ఎస్.కె.కె. వియ్యం	67-00 69 00
కొత్తసాంబర్లు	65-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమవియ్యం	60-00 61-00
చృజొన్నలు	33-00 35 00
దట్టిజొన్నలు	29-50 37-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	69-00 72-00
కందులుచిన్నవి	58-00 62-50
మినుములు	55-00 62-50
సెనగలు	48-00 51-00
పెసలు	85-50 43-00
ఉలవలు	29-50 30-50
వెల్లం	112-00 120-00
మిరపకాయలు	180-00 265-00
చింతపండు	45-00 65-00
ఉల్లిగడ్డ	21-00 29-00
యెల్లిగడ్డ	65-00 112-00
తెల్లనువ్వులు	85-00 100-00
ఆముదాలు	58-00 61-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	44-00 50-00
ఇలాతిపల్కు పెద్దది	112-00 118-00
ఇలాతిపల్కు సం॥కి	85-00 92-00

దివాన్ దేవిడి వద్ద
22-9-1963 ఉ॥ 10-0 గం॥

వేలం అమ్మకం

పెద్దమొత్తంలో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్మలు, గర్డర్లు, కరుగేటెడ్ జింక్ షీట్లు, నిర్మాణపు వస్తువులు ఫర్నీచర్, కార్కిరీ, డ్యూరీలు, సైకిళ్ళు ఉపయోగకరమైన అనేకరకముల అలంకరణ వస్తువులు డజన్ల కొద్దిగల పైట్ లెగ్- హార్న్- కోళ్ళు గలవు.

సెప్టెంబర్ 21 శనివారం తనిఖీ
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 44111.



పబ్లిక్ స్థలాలలో జెండాలు

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 18

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొన్న లోకసభలో యీ క్రింది ప్రకటన చేశారు:

"సెప్టెంబరు 12 వ తేదీన ఒకపబ్లికు స్థలంలో కొన్ని అరుణపతాకాలు ప్రతిష్ఠించబడి నాయనీ. చైనారాయబారి కార్యాలయోద్యోగి ఒకరు వాటిని ఫోటోలుతీశారనీ పత్రికలలో ప్రచురించిన వార్తను గురించి సెప్టెంబరు 13వ తేదీ శుక్రవారంనాడు ఈ సభలో ప్రస్తావించడం జరిగింది. ఢిల్లీ పాలక శాఖమంచిగానీ వేరేతర చోటు నుంచిగాని అవియమై నాకు ఎట్టి సమాచారం రాలేదని నేనుఅప్పుడు జవాబు చెప్పాను. వార్తా పత్రికలలో ప్రచురించిన వార్త యదార్థమని ఊహించుకొని ఆవిధంగా చెప్పాను. ఆ విషయాన్ని గురించి విచారిస్తాననీ. మరేదైనా సమాచారం లభ్యమయితే సభకు తెలియజేస్తానని కూడా చెప్పాను.

ఢిల్లీపాలక శాఖనుంచి నాకిప్పుడు సమాచారం వచ్చింది. 1963 సెప్టెంబరు 13వ తేదీ ఉదయాన విల్లింగ్‌టన్ ఆస్పత్రికి ఎదురుగా ఉన్న ప్రదేశములోనూ, రిడింగు రోడ్డు శంకర్ రోడ్డు కూడలి లోనూ కమ్యూనిస్టు పార్టీ జెండాలు కన్పించాయనీ, మహా విజ్ఞాపన పత్రం సమర్పణకు ఆరోజున పార్లమెంటు భవనానికి వారియాత్రా సందర్భములో ఆ జెండాలు ప్రతిష్ఠించబడినాయనీ తెలిసింది. ప్రముఖ వ్యక్తుల రాక సందర్భములో త్రివర్ణ పతాక, విదేశపతాకాలు ప్రతిష్ఠించే స్థంభాలకు ఆ రోజున ఆ పతాకాలు కట్టలేదనీ, ఆ ప్రాంతాలలోని దీపస్థంభాలకుకట్టిన వెదురుకర్రలకు ఆ అరుణ పతాకాలు కట్టారనీ కూడ తెలియవచ్చింది. కమ్యూనిస్టుపార్టీ పతాకాలప్రతిష్ఠాపన గురించి ఎవరూ పోలీసు వారికి గాని, మేజిస్ట్రేటుకుగాని, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌కుగాని ఎట్టి ఫిర్యాదు చేయలేదు. అయితే ఆ జెండాలు కనపడగానే ఢిల్లీ మునిసిపల్ సంఘము వాటిని తొలగించడానికి వెంటనేచర్య తీసుకున్నది. చైనారాయబార కార్యాలయోద్యోగిగాని, మరెవరుగాని ఆ జెండాల ఫోటోలు తీసిందీ లేనిదీ ధృవపరచడానికి అవకాశము లేకపోయింది.

రాజకీయ పార్టీలూ, బృందాలూ ప్రదర్శనలూ, ఊరేగింపులూ జరిపినప్పుడు తమ పార్టీ పతాకాలను ప్రముఖముగా ప్రదర్శిస్తూ ఉండడము కద్దు. ఒక్కొక్కప్పుడు వారు పబ్లిక్ స్థలాలలో తమ పతాకాలను ప్రతిష్ఠాపించ ప్రయత్నిస్తుంటారు కూడాను. ప్రజలు తిరిగే ప్రదేశాలలో పతాకాలను ప్రతిష్ఠాపించడం నేరము కాదు అదువలన 1963 సెప్టెంబరు 13 వ తేదీన యిట్టి పబ్లికు స్థలాలలో పతాకాలను ప్రతిష్ఠాపించిన వారిపై నేరారోపణ చేయ వీలు లేదు. అయితే కూడని ప్రదేశాలలో ఈ పతాకాలు ఎగురుతూ ఉంటే వాటిని పురపాలక సంఘాధికారులూ, పాలకాధికారులూ అక్కడినుంచి తీసివేయించాలి. ఈసందర్భంలో న్యూఢిల్లీ నగర పాలకసంఘం ఆ పనే చేసింది.

ఏదేని నిషిద్ధ ప్రాంతములో ఫోటోలు తీస్తే భారత రక్షణ చట్టము క్రింద వారిపై చర్య తీసుకోవచ్చు. అయితే నిషిద్ధం కాని ప్రాంతాలలో ఫోటోలు తీస్తే అది నేరము కాదు. అందువలన అట్టివారిపై చర్యతీసుకోవడానికి వీలు లేదు.

గతంలో చైనారాయబార కార్యాలయోద్యోగులు భారత దేశములో జరిగే ప్రదర్శనలూ, తదితర సంఘటనల తాలూకు ఫోటోలు తీసుకొనడం గమనించబడింది. వాటిని తమ ప్రచారము నిమిత్తం వారు ఉపయోగించుకొనే వారు. కొద్దిరోజుల క్రితము కన్నాట్ ప్లేస్‌లో స్వర్ణకారుల ప్రదర్శనము సందర్భంలో వారు ఫోటోలు తీస్తుండగా గమనించడం జరిగింది. అయితే యీ సందర్భంలో మాత్రము కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ప్రతిష్ఠాపించిన పతాకాల తాలూకు ఫోటోలు ఏవయినా చైనా రాయబార కార్యాలయోద్యోగులు తీశారో లేదో నిర్ధారణగా చెప్పడం సాధ్యం కాదు, "ఢిల్లీ గెంపు", "విజ్ఞాపన పత్రం" ప్రదర్శనల తాలూకు ఫోటోలను చైనా రాయబార కార్యాలయోద్యోగులు తీసి ఉండవచ్చు న్యాయశాస్త్రంప్రకారం యిది నిషిద్ధంకాదు. అందువలన యీ వ్యక్తుల లేదా పతాకాల తాలూకు ఫోటోలు తీసే వ్యక్తులపై చర్య తీసుకోవడానికి వీలు లేదు.

బన్సిగోధుమలు	51-00 65-00
శర్‌బతిగో	50-00 58-00
కందిపప్పు పెద్దది	95-00 97-00
కందిపప్పు చిన్నది	87-00 83-00
సెనగపప్పు	57-00 62-00
మినుపపప్పు	85-00 90-00
పెసరపప్పు	58-00 60-00
పల్కు నూనె 10కిలో	20-25 20-06
కల్నిపిండి	25-75 26-00
పత్తిగింజలు	34-00 35-00

రైలుపెట్టెలు, ఇంజన్‌ల ఉత్పత్తి

స్వయం సమృద్ధి సాధన

న్యూఢిల్లీ, సెప్టెం 18

ఆవిరి ఇంజన్‌లూ, ప్రయాణికుల రైలు పెట్టెలూ, సరుకుల వాగెన్‌లు దేశంలోనే తయారవుతున్నాయనీ, విదేశాలనుంచి దిగుమతి చేసుకోడము లేదనీ, డీసెల్ ఇంజన్‌లు, విద్యుచ్ఛక్తి రైలు ఇంజన్‌ల ఉత్పత్తి క్రమముగా అభివృద్ధి చెందుతున్నదనీ, రైలు పెట్టెలు సరుకుల వాగెన్‌లు యితర దేశాలకు యింత వరకూ ఎగుమతి చేయలేక పోయినా అందు నిమిత్తం కృషి జరుగుతూనే ఉందనీ కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నిన్న లోకసభలో శ్రీ పి ఆర్. చక్రవర్తి ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియజేశారు.

చిత్తరంజన్ రైలింజన్‌ల ఫ్యాక్టరీ యిటీవలే 21 బ్రాండ్ గేజ్ డి.సి. విద్యుచ్ఛక్తి రైలింజన్‌లను ఉత్పత్తి చేసిందనీ వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 10 ఎసి. విద్యుచ్ఛక్తి రైలింజన్‌ల ఉత్పత్తి పూర్తి కాగలదనీ, వారణాసిలో నెలకొల్పిన డీసెల్ రైలింజన్‌ల కర్మాగారము తృతీయ ప్రణాళిక కాలంలో మొత్తం 95 డీసెల్ ఇంజన్‌లను తయారు చేయగలదనీ కూడ శ్రీ షానవాజ్ ఖాన్ చెప్పారు.

నిజామాబాద్‌లో సంక్షేమ కార్యక్రమాలు

నిజామాబాద్, సెప్టెం 18

షెడ్యూల్డు తరగతుల, వెనుకబడిన తరగతుల, తదితర జాతులవారి సాంఘిక, ఆర్థిక అభ్యున్నతికి కృషిచేయడానికిగాను 1952 నుండి నిజామాబాద్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయం పనిచేస్తున్నది.

1962-63 సంవత్సర కాలములో ఏడుబావులు త్రవ్వడానికి రు 14వేలు; నాగళ్లు సరఫరా చేయడానికి 2,800; మద్నూరులో హాస్టల్ నిర్వహణకు రు. 4,854-39; షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి రు. 1,999లు ఖర్చు చేయబడినవి.

అదే కాలంలో షెడ్యూల్డు కులాల వారి సంక్షేమానికిగాను బీదవారైన 21 మంది వెనుకబడిన తరగతుల కళాకారులకు రు. 1,230; 110 మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 650 రూపాయల ఆర్థిక సహాయం చేయనైనది. 15 జతల ఎడ్లుకొనడానికిగాను ఆరువేల రూపాయలు పంపిణీ చేయబడినవి.

అంతేగాకుండా, షెడ్యూల్డుకులాల విద్యార్థుల 8 హాస్టళ్ళకు రు.18,845 రూపాయల మేరకు సహాయం చేయబడినది.

మేడ్చల్ బేసిక్ స్కూల్

హెడ్ మాస్టర్ గా శ్రీనివాసరెడ్డి

సికింద్రాబాదు, సెప్టెం 18

నీతాఫల మండలి ప్రభుత్వోన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ శ్రీనివాసరెడ్డి గవర్నమెంట్ బేసిక్ ట్రేనింగ్ స్కూల్ (మేడ్చల్) కు హెడ్‌మాస్టరుగా నియమింపబడ్డారు. స్వాగతోత్సవంలో ఆయనను సన్మానించారు. ఈ సంస్థకు హెడ్ మాస్టరుగా పనిచేసిన శ్రీ బాలయ్య నిర్యాణానంతరం ఖాళీ అయినందున వారికి వీడ్కోలు ఇవ్వబడినది.

మేలురకం బొగ్గు నిలవకు చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెం 18

దేశంలో యిప్పుడు 2800 మిలియను టన్నుల కోకుబొగ్గు నిలవవున్నదనీ, ఆ మొత్తం అన్నిరకాల బొగ్గు నిలవలో 5.6 శాతమనీ, రెండు రకాలకు చెందిన మేలురకం బొగ్గు నిలవ అంతకంటె ఎక్కువనీ, కేంద్ర గనులు ఇంధన వ్యవహారాల మంత్రి శ్రీ జి. వి. అలగేశన్ నిన్న రాజ్యసభలో శ్రీ ఎం. పి. భార్గవా ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు.

మేలురకం బొగ్గు తక్కువగావున్న విషయం ప్రభుత్వానికి తెలుసనీ, మేలురకం బొగ్గు రక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని కూడా ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ఆరు బయలు జైలు వద్ద రేడియో సెట్టు ఏర్పాటు

నల్లగొండ, సెప్టెం 18

నల్లగొండ జిల్లాలోని చేతవోలు గ్రామం సమీపానగల నాగార్జునసాగరు ఆరు బయలు జైలు వద్ద ఖైదీల సౌకర్యార్థం ఒక కమ్యూనిటీ రేడియో సెట్టు సమాచారశాఖ ఏర్పాటుచేసింది.

బొగ్గు నిలవలు

న్యూఢిల్లీ, సెప్టెం 18

మూడవ రకానికి చెందిన నాసిరకం బొగ్గుకు యీ మధ్య గిరాకీ తగ్గినందున ఆ రకం బొగ్గు ఎక్కువ నిలవ వుండి పోయిందనీ అట్టి బొగ్గును రోప్ శకటాల ద్వారా రవాణా చేసే పద్ధతి సడలించబడిందనీ, పూర్తి వేగనుల నిండా బొగ్గు ఎక్కించి రవాణా చేస్తున్నారనీ కేంద్ర గనులు ఇంధన వ్యవహారాల మంత్రి శ్రీ జి. వి. అలగేశన్ నిన్న రాజ్యసభలో డా॥ శ్రీమతి గీతా పరమానంద్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

బిజిలాపూర్‌లో గ్రామసహాయక శిక్షణ శిబిరం

నల్లగొండ, సెప్టెం 18

మోత్కూరు పంచాయతీ సమితిలోని బిజిలాపూర్‌లో గ్రామ సహాయకుల ప్రత్యేక శిక్షణ శిబిరము మూడురోజుల పాటు నిర్వహించబడినది వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కార్యకులకు వివిధ విషయాలలో శిక్షణ గరపబడినది.

సమితి అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తంరెడ్డి శిబిరాన్ని ప్రారంభిస్తూ అధికోత్పత్తికయి కృషి చేయాలని ఉద్బోధించారు.

స్వాతంత్ర్య పరిరక్షణకయి ఎట్టి త్యాగానికయినా సిద్ధంగా వుండాలని హితవు చెప్పారు.

బి.డి.ఓ. శ్రీ ఎస్. మానిక్ సమాజాభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను వివరించారు.

సెప్టెంబరు 17 దాకా విద్యార్థుల నిరసనదినం

ఢాకా, సెప్టెం 18

విద్యాసంఘం నివేదికకు వ్యతిరేకముగా విద్యార్థులు ప్రదర్శనలపై గత సంవత్సరం సెప్టెంబరు 17వ తేదీ నాడు పోలీసులు జరిపిన కాల్పులలో అసువులు బాసిన వారి స్మృత్యర్థం నిన్న ఢాకా విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. అన్ని పాఠశాలల, కాలేజీల భవనాలపై నల్లజండాలు ఎగురవేశారు.

ఢాకా విశ్వవిద్యాలయం ఆవరణలో వేలాది విద్యార్థులు గుమిగూడారు. అన్యాయాన్ని, అరాచకాన్ని ప్రతిఘటించాలని విద్యార్థులు శపథం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అతుర్ రహమాన్ ఖాన్ నిషిద్ధ అవామీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ అలీ ఒక సంయుక్త ప్రకటనలో "విద్యార్థుల చరిత్రలో సెప్టెంబరు 17 మరుపురాని రోజు" అని అన్నారు.

రక్షణశక్తి పెంపుదలకు సర్వతోముఖ కృషి

అవసరమని దేశీయ వ్యవహారాలమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

దేశీయవ్యవహారాల మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశములో ప్రసంగిస్తూ దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా భారతదేశము భద్రతకు ఏర్పడిన ప్రమాదం తగ్గలేదనీ అందువల్ల రక్షణశక్తి పెంపొందించవలసి యేడానికి దేశముయొక్క ఆర్థిక ప్రాతిపదికను విస్తరింపచెయ్యడానికీ సర్వతోముఖమైన కృషి జరుగవలసి ఉన్నదనీ ఈ విషయంలో ఏమాత్రం మందకొడితనం పనికిరాదనీ ఈ కారణాలను పరస్కరించుకొనే నేటి అత్యవసర పరిస్థితి కొనసాగవలసి ఉన్నదనీ అన్నారు.

ఈ సమావేశం నిన్న జరిగింది.

ఆయన తమ ప్రసంగంలో అన్ని జీవన రంగాలలోనూ సకల కార్యకలాపాలను ప్రస్తుత అత్యవసర పరిస్థితికి అనుగుణముగా నిర్వహించాలనీ, దేశ అభివృద్ధి కార్యక్రమాలను శీఘ్రతరముగా అమలు జరిపే నిమిత్తం పరిపాలన వ్యవస్థ మరింత కట్టుదిట్టంగా, సమర్థవంతంగా వ్యవహరించేందుకు దానిలో అభివృద్ధి సాధించాలనీ కూడా అన్నారు.

శ్రీ నందా తనకు పూర్వం ఈశాఖ మంత్రిగా ఉన్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ఉత్తమసంప్రదాయాలు నెలకొల్పారనీ వాటిని నిలుపరించిన మున్ముందు కూడా వాటిని పాటించడము తమ భాగ్యంగా పరిగణిస్తున్నామనీ అన్నారు.

ఈ సమావేశంలో శ్రీ నందా దేశములో మాజీ సంస్థానాధిపతులపై దావా చెయ్యడానికి అనుమతి మంజూరు నిమిత్తం 973 దరఖాస్తులు రాగా అందులో 451 దరఖాస్తులకు సంబంధించి అనుమతి ఇవ్వడం, 333 సందర్భాలలో అనుమతి నిరాకరించడము జరిగిందనీ, 167 కేసుల విషయం పరిష్కరించడం లేదా ఉపసంహరించుకోవడము జరిగిందని వెల్లడి చేశారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నందా షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు జాతులు కాక "ఇతర వెనుకబడిన తరగతులను" ప్రస్తుత విద్యా సంవత్సరమునుంచి వారి ఆర్థిక స్తోమతు ప్రాతిపదికపై నిర్ణయించడం జరుగుతుందనీ భారత ప్రభుత్వ పథకం క్రింద మెట్రిక్యులేషను అనంతరం ఇచ్చే స్కాలర్‌షిప్పులకు సంబంధించినంతవరకు ఈ ప్రాతిపదికపై క్రొత్త స్కాలరుషిప్పులు ఇవ్వడం జరుగుతున్నదనీ అయితే రాష్ట్రాలకు శాస్త్రాంగ చట్టాన్ని అనుసరించి ఈవిషయంలో అర్హతలను నిర్ణయించడానికి స్వేచ్ఛ ఉన్నదనీ అయితే ఈ క్రొత్త ప్రాతిపదికపై "వెనుకబడిన తరగతులను" నిర్వహించేపద్ధతి అనుసరించవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం సలహా ఇవ్వడం మాత్రం జరిగిందనీ వివరించారు.

ప్రాంతీయ భాషలకు దేవనాగరి లిపి వాడకానికి సంబంధించి 1961లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఏకగ్రీవముగా ఆమోదించిన తీర్మానం ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ విషయమై ప్రస్తావిస్తూ శ్రీ నందా దేవనాగరి లిపి వాడకం పెరగడానికి తప్పనిసరిగా కొంత కాలం పడుతుందనీ, ముద్రణ టైప్ రైటింగు ఇంకా ఇతర ప్రయోజనాల నిమిత్తం సులువు కల్పిస్తూ దేవనాగరి లిపిని సంస్కరించి మెరుగు పరచవలసి ఉన్నదనీ అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

సరిహద్దులోని స్థానిక విభాగపు భారతక మాండర్ పాకిస్తాన్ కమాండర్‌తో పరిస్థితిని చర్చించుటకై సమావేశాన్ని కోరగా ఇంతవరకు ఎట్టి సమాధానం లభ్యమవలేదు.

తూర్పు పాకిస్తాన్ సైనిక దళాలు దురాక్రమణ మరి యుద్ధాన్ని పోలిన చర్యలు దృష్ట్యా అస్సాం ప్రభుత్వము ఈ సరిహద్దులోని భారత సైనిక స్థానాలు జాగ్రత్తగా ఉండాలని ఆదేశించింది.

లాతితిల్లా ప్రాంతానికి 12 నుండి 15కిలోమీటర్ల దూరంలోగల జాపైగ్రామ్ పథార్ ఖండిలకుగూడా పాకిస్తానీ కాల్పుల మోతవినబడుతున్నది.

భారత వాయుపరిధి ఉల్లంఘనపై చైనా వ్యాఖ్య

హాంకాంగ్, సెప్టెం 18

చైనా విమానాలు భారత వాయు పరిధిని ఉల్లంఘించాయంటూ ఈమధ్య చేసిన ఆరోపణలన్నీ కేవలము కల్పనలేననీ, చైనా భూభాగంలోకి భారత సైనికులు విమానాలు చొచ్చుకొని రావడాన్ని కప్పిపుచ్చడానికే ఇట్టి ప్రచారాన్ని భారత ప్రభుత్వ చేస్తున్నదని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి అన్నట్లుల నవ చైనా వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

ఇండియా చైనా సరిహద్దులలో ఉద్రిక్తతల సృష్టించడానికి భారత దేశమే యునైటెడ్ స్టేట్సు బ్రిటిష్ విమానదళాలతో సమష్టి నిర్యాణాలకు ఆయత్తమవుతున్నదని ఈ ప్రతినిధి సూచించాడు.

ప్రతిరాష్ట్రానికీ సహకార వ్యవసాయ సంఘాల సమాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెం 18

ఈ నెల 19వ తేదీన న్యూఢిల్లీలో జరుగనున్న జాతీయ సహకార వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ప్రతిరాష్ట్రంలోనూ సహకార వ్యవసాయ సంఘాలసమాఖ్యల ఏర్పాటుకు సంబంధించిన ఒక పథకాన్ని గురించి చర్చిస్తారు.

సహకార వ్యవసాయానికి అనుకూలముగా ప్రజాభిప్రాయాన్ని మళ్ళించడానికి, సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పడినప్పుడు ఆ సంఘాలు కట్టుదిట్టంగా, సవ్యంగా పనిచేసేందుకు వీలు కల్పించడానికీ, సహకార వ్యవసాయానికి సంబంధించిన చిక్కు సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడడానికి ఈ సమాఖ్యలు ఉద్దేశించబడినాయి.

ఈ సంవత్సరం జూన్ 30వ తేదీనాటికి దేశంలో నమోనా ప్రాజెక్టు ప్రాంతాలలోనివి, నమోనా ప్రాజెక్టుల క్రిందకు రాని ప్రాంతాలలోనివీ కలిసి మొత్తం 3358 సహకార వ్యవసాయ సంఘాలు ఉన్నాయి. రేపటి సమావేశంలో నమోనా ప్రాజెక్టుల ద్వారా సాధించిన అభివృద్ధిని సమీక్షించడం జరుగుతుంది.

రు.200 వరకూ ఫెర్టిలైజర్ జర్లకై రైతుకు పరపతి సౌకర్యం

నాల్గు కోట్ల విలువ చేసే రసాయన ఎరువులను ఈ పద్ధతికి వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 18

ఫెర్టిలైజర్లు అవసరమున్న రైతులకు వాటి సప్లయికి సంబంధించిన పరపతి సౌకర్యం అందజేయడానికి ఆంధ్ర దేశ ప్రభుత్వం ఒక పథకాన్ని అంగీకరించింది.

నగదు చెల్లించి ఫెర్టిలైజర్లు కొనుక్కోలేని రైతులకు సహాయకారిగా ఈ పథకం అమలు జరుగుతుంది. ఈ పథకం ప్రకారం 4 కోట్ల విలువగల ఫెర్టిలైజరును ప్రభుత్వం ఈ పరపతి పద్ధతిని రైతులకు పంపిణీ చేయగలదు అయితే ఒక్కొక్క రైతుకు 200 రూపాయలకు మించిన ఫెర్టిలైజరు సప్లయి జరుగదు,

ఈ పథకం ప్రకారం జిల్లా మార్కెటింగు సహకార సంఘాలు ఫెర్టిలైజర్లను గాను సహకార సంఘాలను సప్లయి చేస్తాయి. అని రైతులను పంచుతాయి పంట కోతకు వచ్చిన సమయంలో ఫెర్టిలైజర్ల ధరను రైతులు చెల్లించాలి.

చింతపల్లి సమితి

ఖరీఫ్ పథకం అమలుకు 20 గ్రామాల ఎన్నిక

నల్లగొండ, సెప్టెం 18

ఖరీఫ్ ఉత్పత్తి ప్రచార పథకము అమలుపరచడానికిగాను చింతపల్లి పంచాయతీ సమితి 20 గ్రామాలను ఎన్నుకొన్నది. ఉత్పత్తి హెచ్చింపునకు ఎన్నుకోబడిన కర్షకులకు అప్పులు ఇవ్వబడుతాయి.

అఖిల భారత హయ్యర్ సెకండరీ పరీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

సెకండరీ విద్యా విషయాల కేంద్ర సంస్థ అఖిలభారత హయ్యర్ సెకండరీ కోర్సులను రూపొందించినదనీ యూనియను ప్రాంతాలతో సహా దేశంలోని అన్ని పాఠశాలలూ ఇందు నిమిత్తము ఆసంస్థతో అనుబంధ ప్రతిపత్తి ఏర్పాటు చేసుకోవచ్చనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ సయ్యద్ మహమూద్ కబీర్ నిన్న రాజ్యసభలో శ్రీ సీతారాం జైపూరియా ప్రశ్నకు ఇచ్చిన సమాధానములో తెలియజేశారు.

భారత వాయుపరిధి ఉల్లంఘన

చైనా- పాకిస్తాన్ విమానాలచే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

మే 27వ తేదీనుండి ఆగస్టు 1లోగా చైనా విమానాలు 9 మార్లు భారత వాయు పరిధిని ఉల్లంఘించాయి.

పాకిస్తాన్ విమానాలు జులై 11 నుండి ఆగస్టు 20 వరకు భారత గగన సీమను 7 మార్లు ఉల్లంఘించాయి.

ఈ వివరాలను లోకసభలో రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ మొన్న వెల్లడించారు.

అల్జీరియా అధ్యక్షుడు

అల్జీర్సు, సెప్టెం 18

అల్జీరియా తొలి అధ్యక్షునిగా ప్రస్తుత ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా ఎన్నికయినారు.